http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 20 నవంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.


ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

- మృతుల్లో అగ్రనేత దేవ్‌జీ!
- నిన్నటి ఎన్‌కౌంటర్‌లో కీలక నేత హిడ్మా మృతి చెందినట్లు డీజీ వెల్లడి
- వివిధ జిల్లాల్లో 50 మంది మావోయిస్టు సానుభూతిపరుల అరెస్ట్
- ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీలోకి మావోయిస్టుల చొరబాట్లు పెరిగాయన్న పోలీసులు

# ఏవోబీలో తుపాకుల మోత





### మారేడుమిల్లి అడవుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్.. ఏడుగురు మావోయిస్టుల మృతి.. నిన్న హిడ్మా.. నేడు దేవ్‌జీ

ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా ధృవీకరించారు. ఈ ఏడుగురిలో ముగ్గురు మహిళా మావోయిస్టులు ఉన్నట్లు పేర్కొన్నారు. బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో చనిపోయిన వారంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని సమాచారం. మృతులను మావోయిస్టులు జోగారావు అలియాస్ టెక్ శంకర్, సీత అలియాస్ జ్యోతి, సురేశ్, గణేశ్, వాసు, అనిత, షమ్మిగా పోలీసులు గుర్తించారు.

### బీజేపీపై తప్పుడు పోస్టులు

# పెడితే కేసులు పెడతాం

- పార్టీ కార్యకర్తలకు బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు హెచ్చరిక
- ఇష్టారీతిన కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తామన్న రామచందర్ రావు
- బీజేపీపై ఎవరు పోస్టులు పెట్టినా కౌంటర్ ఇవ్వాలని సూచన
- బీజేపీపై తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెడతామని హెచ్చరిక



హైదరాబాద్

పార్టీ కార్యకర్తలు ఇకపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తే సస్పెండ్ చేస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో బీజేపీపై ఇతర పార్టీలు ఎవరు పోస్టులు పెట్టినా ప్రతి కార్యకర్త కౌంటర్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నకిలీ ఖాతాలతో బీజేపీ మీద పోస్టులు పెడుతున్నాయని ఆయన అన్నారు. తమపై తప్పుడు వార్త రాసిన పత్రికపై రూ. 5 కోట్ల పరువు నష్టం దావా - మిగతా3లో




### నాకంటే ముందే బిహార్ గాలి తమిళనాడులో

- మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు
- రైతులు తమ చేతికండువాను గాల్లోకి ఊపారు
- నేను రావడానికి ముందే బిహార్ గాలి ఇక్కడకు వచ్చింది
- దేశ ఆర్థిక వ్యవస్థలో కోయంబత్తూరు జౌళిపరిశ్రమ కీలకంగా ఉంది
- ఈ ప్రాంతానికి చెందిన సీపీ రాధాకృష్ణన్ దేశ ఉపరాష్ట్రపతిగా ఉన్నారు.
- నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది
- కోయంబత్తూరు సభలో ప్రధాని మోదీ భావోద్వేగం

# ఎన్నికలకు ముహూర్తం!

- తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు
- ఈనెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయం
- 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ
- 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం
- 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ
- డిసెంబరు రెండో వారంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు వెలువడే అవకాశం
- పంచాయతీ ఎన్నికలకు.. నవంబర్ 25 కల్లా నోటిఫికేషన్!
- 2 రోజుల్లోగా డెడికేటెడ్–కమిషన్ నుంచి ప్రభుత్వానికి నివేదిక




హైదరాబాద్

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా పంచాయతీల్లో ఓటరు జాబితా మరోసారి సవరణకు ఎస్ఈసీ షెడ్యూలు ప్రకటించింది. రేపటి నుంచి ఈనెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ, 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈమేరకు జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో డిసెంబరు రెండో వారంలో పంచాయతీ ఎన్నికల - మిగతా3లో



### షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత...

- బంగ్లాదేశ్ కీలక నిర్ణయం
- షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన ట్రైబ్యునల్
- రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేలా సన్నాహాలు చేపట్టిన బంగ్లాదేశ్
- బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు

### ఇందిరమ్మే స్ఫూర్తి..

# కోటి మందికి చీరలు



- దేశానికి బలమైన నాయకత్వం అందించిన ఘనత ఇందిరాగాంధే
- దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిన సమయంలో ఇందిరా గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు
- అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎంతో కృషి చేశారు
- బ్యాంకుల జాతీయం, అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తెచ్చి పేదలకు భూములు పంచినా, పేదలకు ఇండ్లు కట్టించినా అది ఇందిరమ్మకే సాధ్యమైంది
- పాకిస్తాన్‌తో యుద్ధం సమయంలో ధీటుగా నిలబడి ఎదుర్కొన్న ధీశాలి ఇందిరమ్మ

హైదరాబాద్

తెలంగాణలో ఇందిరమ్మ చీరల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు సీఎం రేవంత్.. చీరలను అందించారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటి చీరలను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలను ఇవ్వనున్నారు. తొలి దశలో నేటి నుంచి డిసెంబరు 9 తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం వరకు గ్రామీణ ప్రాంతాల్లో చీరలను పంపిణీ చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు పట్టణ ప్రాంతాల్లో - మిగతా3లో



### వీడిన ఉత్కంఠ..

- బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు
- నితీశ్‌ను కూటమి నేతగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు
- పాట్నాలోని గాంధీ మైదానంలో ప్రమాణ స్వీకారం చేయనున్న నితీశ్
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200కు పైగా స్థానాలు గెలిచిన ఎన్డీయే కూటమి

# బీ కేర్‌ఫుల్!

- వచ్చే రెండ్రోజులు మరింత చలిగాలులు..
- మరో ఐదు జిల్లాల్లో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం
- కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం
- రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి
- బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయి

హైదరాబాద్

రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణశాఖ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్‌లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు పేర్కొన్నది. ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రంభీం, నిర్మల్ జిల్లాలతోపాటు మరో ఐదు జిల్లాలలో - మిగతా3లో



# ఏవోబీలో తుపాకుల మోత

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మరోసారి తుపాకుల మోత మోగింది. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఈ తెల్లవారుజామున భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా గుర్తించారు. వీరిలో మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ కూడా ఉన్నట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌ను ఏపీ ఇంటెలిజెన్స్ డీజీ మహేశ్‌చంద్ర లడ్డా విజయవాడలో ధ్రువీకరించారు. రాష్ట్రంలో మావోయిస్టుల కదలికలపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశామని, వారిని ఏరివేసేందుకు ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవాలని ఆయన సూచించారు. నిన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మా మద్వీతో పాటు మరో ఐదుగురిని మట్టుబెట్టినట్లు డీజీ వివరించారు. హిడ్మా ఎదురుకాల్పుల్లోనే మరణించారని, ఆయన్ను పట్టుకుని చంపారనే ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు.

మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా మావోయిస్టులపై ఉక్కుపాదం మోపుతున్నట్లు డీజీ తెలిపారు. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో మొత్తం 50 మందిని అరెస్టు చేశామని వెల్లడించారు. వీరిలో ముగ్గురు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, 23 మంది ప్లాటూన్ సభ్యులు ఉన్నారు. అరెస్టయిన వారి నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో దాడులు పెరగడంతో మావోయిస్టులు ఏపీలోకి ప్రవేశిస్తున్నారని, ఈ క్రమంలోనే పట్టుబడుతున్నారని ఆయన తెలిపారు. నిన్న పట్టుబడ్డ 50 మంది మావోయిస్టులను ఇవాళ విజయవాడలో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మహేశ్ చంద్ర లడ్డా మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్, తెలంగాణ నుంచి ఏపీకి రావడానికి మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారు. నిఘా వర్గాల సమాచారం మేరకు పోలీసులు కూంబింగ్ చేపట్టి.. మావోయిస్టుల కదలికలను గమనించారు. నవంబర్ 17న ఒక ఆపరేషన్ ప్రారంభించాం. 18న ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో సెంట్రల్ కమిటీ మెంబర్ హిడ్మాతో పాటు మరో ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు.

ఇక ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో 50 మంది మావోయిస్టులను అరెస్టు చేశామన్నారు. వీరిలో స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్లు ముగ్గురు, ప్లాటూన్ మెంబర్లు 23 మంది, డివిజినల్ కమిటీ మెంబర్లు ఐదుగురు, ఏరియా కమిటీ మెంబర్స్ 19 మంది ఉన్నట్లు తెలిపారు. పట్టుబడ్డ మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

# నాకంటే ముందే బిహార్ గాలి తమిళనాడులో

తనకంటే ముందే బిహార్ గాలి తమిళనాడుకు వచ్చిందని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. తనను పలకరించేందుకు రైతులు తమ చేతి కండువాను ఊపడంతో ఆ భావన కలిగిందని పేర్కొన్నారు. బుధవారం తమిళనాడుకు వెళ్లిన ఆయన కోయంబత్తూరులో నిర్వహించిన సభలో మాట్లాడారు. "నేను వేదికపైకి రాగానే.. రైతులు తమ చేతికండువాను గాల్లోకి ఊపారు. నేను రావడానికి ముందే బిహార్ గాలి ఇక్కడకు వచ్చిందని ఆ దృశ్యం చూడగానే అనిపించింది" అని రైతులు, జౌళిరంగ కార్మికులను ఉద్దేశించి మోదీ అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కోయంబత్తూరు జౌళిపరిశ్రమ కీలకంగా ఉందని వెల్లడించారు. ఈ ప్రాంతానికి చెందిన సీపీ రాధాకృష్ణన్ దేశ ఉపరాష్ట్రపతిగా ఉన్నారని గుర్తుచేశారు. వ్యవసాయం తన మనసుకు ఎంతో దగ్గరగా ఉంటుందన్నారు. సేంద్రీయ వ్యవసాయంలో భారత్ ఒక గ్లోబల్ హబ్‌గా మారే దిశగా పయనిస్తోందని వెల్లడించారు. "ఇక్కడ నేను ఒక ఎగ్జిబిషన్ చూశాను. అందులో చాలామంది రైతులతో మాట్లాడే అవకాశం లభించింది. మెకానికల్ ఇంజినీరింగ్, పీహెచ్‌డీ చదువుకొన్న వారు కూడా వ్యవసాయం చేస్తున్నారు. నాసాలో ఉద్యోగం వీడి వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకున్నవారిని చూశాను. అలాగే వారు యువతకు నైపుణ్యాలు నేర్పుతున్నారు. నేను ఇక్కడకు రాకపోయి ఉంటే.. ఇవన్నీ మిస్‌అయ్యే వాడిని. ఈ విషయాన్ని నేను బహిరంగంగా అంగీకరిస్తున్నాను. ఈ సందర్భంగా వారి ధైర్యానికి సెల్యూట్ చేస్తున్నాను. రానున్న రోజుల్లో దేశ వ్యవసాయరంగంలో అనేక మార్పులు



రానున్నాయి. అవి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయనున్నాయి" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే.. ఈ నెల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే 243 అసెంబ్లీ స్థానాలకుగానూ.. 202 సీట్లతో కూటమి ప్రభంజనం సృష్టించింది. ఇక తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీనిని ఉద్దేశించే ప్రధాని మోదీ ఆ వ్యాఖ్యలు చేశారు.

### పీఎం కిసాన్ నిధులు విడుదల

తాను చిన్నతనంలోనే తమిళ భాష నేర్చుకుని ఉండాల్సింది అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరులో బుధవారం జరిగిన దక్షిణ భారత సేంద్రియ రైతుల సదస్సులో ఆయన ఈ వ్యాఖ్య చేశారు. ఓ రైతు నాయకుడి తమిళ ప్రసంగం తనను ఎంతగానో ఆకట్టుకుందని, కానీ అది పూర్తిగా అర్థం కాకపోవడంపై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు.

సదస్సులో రైతు నాయకుడు పీఆర్ పాండియన్ తమిళంలో ప్రసంగించారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, "పాండియన్ ప్రసంగం తమిళంలో ఉండటం వల్ల అద్భుతంగా ఉంది. కానీ, అది నాకు పూర్తిగా అర్థం కాలేదు. ఇది చూశాక, చిన్నప్పుడే నేను తమిళం నేర్చుకుని ఉంటే బాగుండేదనిపించింది" అని పేర్కొన్నారు. ప్రధాని వ్యాఖ్యలకు సభకు హాజరైన రైతుల నుంచి పెద్దయెత్తున చప్పట్లు లభించాయి. పాండియన్ ప్రసంగాన్ని తనకు హిందీ లేదా ఇంగ్లీషులోకి అనువదించి ఇవ్వాలని గవర్నర్ ఆర్.ఎన్. రవిని కోరినట్లు తెలిపారు. ఇదే వేదికపై నుంచి ప్రధాని మోదీ 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' తాజా విడత నిధులను విడుదల చేశారు. "ఈ రోజు, దేశవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.18,000 కోట్లు జమ చేశాం. ఈ పథకం కింద ఇప్పటివరకు రూ.4 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతులకు అందించాం" అని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు పేరుగాంచిన కోయంబత్తూరు, ఇప్పుడు ప్రకృతి వ్యవసాయంలో నాయకత్వ స్థానంలో నిలవడం గర్వకారణమని ప్రధాని ప్రశంసించారు. అనంతరం, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా ఈ ఏడాది రైతులకు రూ.10,000 కోట్ల ప్రయోజనం చేకూరిందని, పశుపోషకులు, మత్స్యకారులు కూడా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో సాంకేతిక సమావేశాలు, ప్రదర్శనలు ఉంటాయి.

# వీడిన ఉత్కంఠ..

**పాట్నా:** ఇటీవల బిహార్ ఎన్నికల్లో ఎన్‌డీయే కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే ఈ క్రమంలో నూతన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎవరు? అనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతూ వస్తోంది. ఈ క్రమంలో బిహార్ సీఎం అభ్యర్థి ఉత్కంఠ వీడింది. రేపు బిహార్ ముఖ్యమంత్రిగా జేడీయూ అధిపతి నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రులుగా బిజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ప్రమాణ స్వీకారం చేయనున్నారంటూ జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా నితీశ్ కుమార్ ఎన్నికయ్యారు. ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు నితీశ్‌ను కూటమి నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరికాసేపట్లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన లేఖ సమర్పించనున్నారు. నితీశ్ కుమార్ రేపు పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది.



పాట్నాలోని గాంధీ మైదానంలో ఆయన ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది.

అయితే, బిహార్ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమై.. ఎన్‌డీఏ కూటమి నేతలు ఆధిక్యంలో ఉండగా రాష్ట్రానికి తదుపరి సీఎం ఎవరు? అనే ప్రశ్న తలెత్తింది ఆ సమయంలో రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నితీష్ కుమారేనంటూ జేడీయూ ట్వీట్ చేసింది. కొద్ది సేపటికి ఆ ట్వీట్‌ను డిలీట్ చేసింది. దీంతో మహరాష్ట్ర తరహా పాలిటిక్స్‌ను కమలం పెద్దలు బిహార్‌లో అప్లయి చేస్తున్నారనే ఊహాగానాలు కొనసాగుతూ వచ్చాయి. ఈ క్రమంలో బుధవారం ఎన్డీఏ కూటమి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కూటమి నేతలు బిహార్ సీఎంగా నితీష్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. నితీష్ కుమార్ తదపరి సీఎంగా నితీష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయడం లాంఛనమైంది. రేపే నితీష్ ప్రమాణ స్వీకారమహోత్సవానికి ప్రభుత్వం అంగరంగవైభవం ఏర్పాట్లు ముమ్మరం చేసినట్లు వెలుగులోకి వచ్చిన జాతీయ మీడియా కథనాలు హైలెట్ చేశాయి. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200కు పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఎన్డీయే కూటమిలో భాగమైన బీజేపీ 89 స్థానాల్లో, జేడీయూ 85 స్థానాల్లో, ఎల్జేపీ (పాశ్వాన్) 19 స్థానాల్లో గెలుపొందాయి. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ ఈ ఎన్నికల్లో పరాజయం పాలైంది. జేడీయూ 25 స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హోదాను నిలబెట్టుకుంది.

# శబరిమల బస్సులు: కేరళ వర్సెస్ తమిళనాడు

**చెన్నై:** శబరిమలకు నడిచే ప్రైవేటు బస్సుల విషయంలో తమిళనాడు వర్సెస్ కేరళ అన్నట్లుగా పరిస్థితులు మొదలయ్యాయి. దీంతో 10 రోజుల పాటు కేరళకు బస్సులను నడిపేది లేదంటూ తమిళనాడు ప్రైవేటు బస్ ఆపరేటర్లు భీష్మించుకున్నారు. ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల ఇప్పటికే తమకు రూ.22 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రైవేట్ బస్ ఆపరేటర్లు చెబుతున్నారు.

### వివాదమేంటి??

శబరిమల సీజన్ ప్రారంభం కావడంతో.. ఎప్పటిలాగే తమిళనాడు ప్రైవేటు బస్ ఆపరేటర్లు కేరళకు సర్వీసులను ప్రారంభించారు. నిజానికి ప్రభుత్వ రవాణా సంస్థలు నడిపే బస్సుల సంఖ్య డిమాండ్‌కు అనుగుణంగా లేకపోవడంతో.. ఆ భర్తీని ప్రైవేటు బస్ ఆపరేటర్లు తీరుస్తున్నారు. 150 వరకు బస్సులు తమిళనాడులోని వేర్వేరు ప్రాంతాల నుంచి అయ్యప్ప భక్తులను శబరిమలకు తీసుకువస్తుంటాయి. అయితే.. ఈసారి సీజన్ ప్రారంభమైనా.. తమిళనాడు బస్ ఆపరేటర్లకు



కేరళ రాష్ట్ర రవాణా శాఖ పర్మిట్లు ఇవ్వలేదు. పర్మిట్లు లేకుండా.. ఆల్-ఇండియా టూరిస్టు అనుమతి పత్రాలతో తమ రాష్ట్రంలోకి వచ్చే బస్సులకు భారీ జరిమానాలు విధించింది. దీంతో.. బస్ ఆపరేటర్లు కేరళకు బస్సులు నడిపేది లేదని తేల్చిచెప్పారు. 10 రోజుల క్రితమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తమిళనాడు ప్రైవేటు బస్సుల యజమానుల సంఘం అధ్యక్షుడు ఎన్.అంబలగన్ మీడియాకు తెలిపారు.

### కేరళీయులకూ ఇబ్బందులే..

అయ్యప్ప భక్తులను శబరిమలకు తీసుకువచ్చే ప్రైవేటు బస్సులు.. తిరుగు ప్రయాణంలో తమిళనాడుకు వచ్చే కేరళీయులకు సేవలు అందిస్తున్నాయి. తమిళనాడులోని వేర్వేరు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఈ బస్సులు సౌకర్యవంతంగా ఉంటాయి. ఈ విషయంలో భక్తులు, ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, కేరళ సర్కారు ప్రైవేటు బస్సులకు పర్మిట్లు ఇవ్వాలని, ప్రైవేటు బస్ ఆపరేటర్లపై వేధింపులను ఆపాలని అంబలగన్ డిమాండ్ చేశారు. భక్తుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, మినీ బస్సులకు కూడా అనుమతినివ్వాలని కోరారు. ఇందుకోసం కేరళ సర్కారుతో చర్చలకు సిద్ధమని పేర్కొన్నారు.

## రాహూల్ కు ప్రముఖుల లేఖ
## అనవసర ఆరోపణలు వద్దని సూచన

**న్యూఢిల్లీ :** భారత ప్రజాస్వామ్యం, దాని మూల స్తంభాలపై దాడి జరుగుతోందంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖులు లేఖ రాశారు. ఓట్ల చోరీ జరుగుతోందని కేంద్ర ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఆయన విధానాలను విమర్శిస్తూ ఈ లేఖ వెలువడింది. ఈ లేఖపై 16 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు, 123 మంది మాజీ అధికారులు, 133 మంది మాజీ సైనికాధికారులు, 14 మంది మాజీ రాయబారులు సంతకాలు చేశారు.ప్రజాస్వామ్యం, దాని పునాదులపై దాడి జరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సొంత రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారని గుర్తు చేశారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. అయితే, ఈ విషయంపై రాహుల్ గాంధీపై ఎలాంటి అధికారిక ఫిర్యాదు నమోదు కాలేదని తెలిపారు.ప్రతిపక్ష నాయకుడు ఎన్నికల కమిషన్‌పై పదేపదే దాడి చేస్తూ, ఓట్ల చోరీకి సంబంధించి తన వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయని చెబుతూ నమ్మశక్యం కాని, అభ్యంతరకర భాషను ఉపయోగిస్తున్నారని వారు విమర్శించారు. ఈసీలో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎవరినీ వదిలిపెట్టబోమని బెదిరింపులకు పాల్పడటం సరికాదని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను విమర్శించడాన్ని వారు ఖండించారు.ఎస్ఐఆర్‌పై ఈసీ ఇప్పటికే వివరణ ఇచ్చిందని, సుప్రీంకోర్టు కూడా దీనిపై మార్గదర్శకాలు జారీ చేసిందని వారు గుర్తు చేశారు. ఈ ప్రక్రియలో అనర్హులను తొలగించి, కొత్తగా అర్హత కలిగిన ఓటర్లను చేర్చడం మాత్రమే జరుగుతుందని వారు స్పష్టం చేశారు.ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వస్తే రాహుల్ గాంధీ ఈసీపై ఆరోపణలు చేయడం లేదని, వ్యతిరేకంగా వస్తే మాత్రం ఈసీని విలన్‌గా చిత్రీకరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు రాజ్యాంగ ప్రక్రియను గౌరవించాలని, నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకుని, విధానపరమైన ప్రకటనలతో పోటీ పడాలని వారు ఆ లేఖలో సూచించారు.

## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత



లబంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించాలని భావిస్తోంది. మానవత్వం మరిచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో షేక్ హసీనాకు బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆమెను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ భారత్ విముఖత చూపిస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. గత సంవత్సరం దేశం విడిచిన షేక్ హసీనా, మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌లపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఇంటర్‌పోల్‌ను అభ్యర్థించడానికి బంగ్లాదేశ్ ప్రాసిక్యూటర్ గాజీ తమీమ్ సన్నాహాలు చేస్తున్నారని బంగ్లాదేశ్ దినపత్రిక 'ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' నివేదించింది.

పరారీలో ఉన్న ఇద్దరు నిందితులపై రెడ్ నోటీసులు జారీ చేయాలని కోరుతూ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇదివరకే ఇంటర్‌పోల్‌కు అరెస్టు వారెంటుతో పాటు దరఖాస్తు సమర్పించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు వచ్చాయి. గత సంవత్సరం జరిగిన రిజర్వేషన్ల ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి వచ్చి ఢిల్లీలో గుర్తు తెలియని ప్రాంతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది.

## హిందూ మహిళలు విల్లు రాయాలి..
## ఆస్తి వివాదాలపై సుప్రీంకోర్టు



దేశంలో హిందూ మహిళల ఆస్తులపై గత కొన్నేళ్లుగా వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. హిందూ మహిళ ఆస్తి కోసం పుట్టింటివారు, అత్తింటి వారు కోర్టు మెట్లు ఎక్కుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళలు తమ మరణానంతరం ఆస్తిపై వివాదం లేకుండా ఉండాలంటే.. వారు బతికి ఉండగానే ఆస్తి ఎవరికి చెందాలనే విషయంలో స్పష్టంగా వీలునామా రాయాలని సూచించింది. మహిళకు పిల్లలు లేకపోతే ప్రస్తుత హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆమె ఆస్తి మొదటగా భర్త కుటుంబానికి వెళ్లే అవకాశం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. కానీ చాలా సందర్భాల్లో ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయని పేర్కొంది. వివాహానంతరం మహిళ గోత్రం మారుతుందన్న సంప్రదాయ అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావిస్తూ.. వివాహం తర్వాత మహిళపై ప్రధాన బాధ్యత భర్త కుటుంబానిదే అవుతుందని పేర్కొంది. కానీ పిల్లలు లేని మహిళల ఆస్తుల విషయంలో, విడాకులు తీసుకోకుండా భర్తకు దూరంగా ఉంటున్న మహిళల ఆస్తుల విషయంలో వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కారణంగా వారసత్వ హక్కుల్లో తలెత్తే సమస్యలు పరిష్కరించేందుకు ప్రీ%-%లిటిగేషన్ మిడియేషన్ (మధ్యవర్తిత్వం) తప్పనిసరి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మధ్యవర్తిత్వంలో వచ్చే ఒప్పందాలను కోర్టు తీర్పు (డిక్రీ) గా పరిగణించాలని తెలిపింది. కొంతమంది న్యాయవాదులు ప్రస్తుత వారసత్వ చట్టంలోని సెక్షన్ 15(1)(బి) వివక్షాత్మకమని అభిప్రాయపడుతున్నారని, దాన్ని మార్చాలంటే చట్టసవరణ చేయాలని, అది పార్లమెంట్ చేయాల్సిన పని మాత్రమేనని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది.

## ఆత్మహత్య చేసుకుంటానని జీవిత భాగస్వామి
## బెదిరించడం క్రూరత్వమే: బాంబే హైకోర్టు

**ముంబై:** ఆత్మహత్య చేసుకుంటానని జీవిత భాగస్వామి పదే పదే బెదిరించడం క్రూరత్వమేనని హైకోర్టు తెలిపింది. అలాంటి పరిస్థితుల్లో వైవాహిక సంబంధాన్ని కొనసాగించడం అసాధ్యమని పేర్కొంది. ఒక వ్యక్తికి విడాకులు మంజూరు చేసింది. మహారాష్ట్రకు చెందిన దంపతులకు 2006లో వివాహమైంది. అయితే వైవాహిక గొడవల వల్ల 2012 నుంచి వారిద్దరూ విడిగా నివసిస్తున్నారు. భార్య తనను అనుమానించడంతోపాటు ఆత్మహత్యకు పాల్పడతానని పదే పదే బెదిరిస్తున్నదని భర్త ఆరోపించాడు. భార్య నుంచి విడాకులు కోరుతూ కుటుంబ కోర్టును ఆశ్రయించాడు. కాగా, 2019లో విడాకుల పిటిషన్‌ను కుటుంబ కోర్టు తిరస్కరించడాన్ని ఆ వ్యక్తి బాంబే హైకోర్టులో సవాల్ చేశాడు. ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అంఖద్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. జీవిత భాగస్వామి ఆత్మహత్య చేసుకుంటానని పదేపదే బెదిరించడం క్రూరత్వానికి సమానమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బెంచ్ ప్రస్తావించింది. మరోవైపు అలాంటి పరిస్థితుల్లో శాంతియుత వాతావరణంలో వైవాహిక సంబంధంలో జీవిత భాగస్వాములు కొనసాగడం అసాధ్యమని బాంబే హైకోర్టు తెలిపింది. ఆ దంపతులు దశాబ్ద కాలంగా విడివిడిగా నివసిస్తుండటంతో వారి మధ్య సామరస్యపూర్వక పరిష్కారం లేదా సయోధ్య సాధ్యం కాదని ధర్మాసనం భావించింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తికి విడాకులు మంజూరు చేసింది. అయితే సెటిల్‌మెంట్ కింద భార్యకు రూ. 25 లక్షలు ఇవ్వాలని, రెండు ఫ్లాట్‌ల యాజమాన్యం హక్కులు ఆమెకు బదిలీ చేయాలని ఆ వ్యక్తిని ధర్మాసనం ఆదేశించింది. గతవారం ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

# ఎన్నికలకు ముహూర్తం!

-మొదటిపేజీ తరువాయి

నిర్వహణకు షెడ్యూలు వెలువడే అవకాశం ఉంది. అదే నెలాఖరులోపు పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసే వీలుంది. డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాల తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి నిర్ణయం నేపథ్యంలో ఈ ప్రక్రియపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాయి. సోమవారం మంత్రిమండలి భేటీలో 'స్థానిక' ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరిగింది. రిజర్వేషన్ల అమలు, రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు, న్యాయనిపుణుల సలహాలపై పంచాయతీరాజ్‌శాఖ నివేదిక ఇవ్వగా దానిపై మంత్రులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈనెల 24న హైకోర్టులో విచారణ గురించి చెప్పారు. మార్చి 31లోపు పంచాయతీ ఎన్నికలను పూర్తి చేస్తేనే కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు.

**రెండు రోజుల్లోగా డెడికేటెడ్ కమిషన్ 50 శాతంలోపు రిజర్వేషన్లతో ప్రభుత్వానికి నివేదిక**

రిజర్వేషన్లపై 2 రోజుల్లోగా డెడికేటెడ్-కమిషన్ నుంచి ప్రభుత్వానికి నివేదిక. పార్టీ పరంగా బీసీలకు 42% కోటా ఇచ్చేందుకు ఇప్పటికే కేబినెట్ నిర్ణయం. రాష్ట్ర కేబినెట్ నిర్ణయంతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకున్నది. సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలకు రెండు రోజుల్లోగా డెడికేటెడ్ కమిషన్ 50 శాతంలోపు రిజర్వేషన్లతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నది. ఈ రిపోర్ట్ ప్రభుత్వానికి అందిన వెంటనే..పంచాయతీరాజ్ శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపి రిజర్వేషన్లను ఫైనల్ చేసి పబ్లిష్ చేస్తుంది. ఆ తర్వాత ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల గెజిట్ జాబితా ఇచ్చి, ఈ నెల 25వ తేదీ కల్లా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం 50 శాతంలోపు రిజర్వేషన్ల జాబితా ఉండేలా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆ మేరకే రిజర్వేషన్లు ఖరారు చేసి పంపిస్తామని ఎన్నికల సంఘానికి ప్రభుత్వం స్పష్టం చేసింది. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన టైంలోనే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు లాంటివన్నీ సిద్ధంగా ఉన్నాయి. మరోసారి వీటిపై రివ్యూ చేసుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుకు వెళ్లనున్నది. 3 విడతల్లో సర్పంచ్ ఎన్నికలు:మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేలా సర్కారు ప్లాన్ చేస్తున్నది. దీంతో ఒక్కో విడత పోలింగ్‌కు ఐదు రోజులలోపే గ్యాప్ ఉండనున్నది. ఈ లెక్కన డిసెంబర్ రెండో వారంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ముగించనున్నట్లు తెలుస్తున్నది. డెడికేటెడ్ కమిషన్ పంచాయతీ ఎన్నికల కోసం గతంలోనే రెండు విధాలుగా రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఇందులో ఒకటి బీసీలకు 42 శాతం ఉండగా.. ఇంకో దాంట్లో అన్ని రిజర్వేషన్లు కలిపి 50 శాతం లోపు ఉండేలా రెడీ చేసింది. అయితే ఇప్పటికే సిద్ధంగా ఉన్న 50 శాతంలోపు రిజర్వేషన్ల జాబితాను మరోసారి పరిశీలించి ప్రభుత్వానికి నివేదించనున్నది. వాస్తవానికి పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తుపై జరగవు. ఆయా అభ్యర్థులకు పార్టీలు మద్దతు మాత్రమే ఇస్తాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసే స్థానాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించింది. మిగతా పార్టీలపై ప్రభావం:బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ పరంగా తీసుకున్న నిర్ణయం మిగతా పార్టీలన్నింటిపై ప్రభావం చూపనున్నది. అనివార్యంగా ఇతర రాజకీయ పార్టీలు కూడా అదే మార్గాన్ని అనుసరించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. అసెంబ్లీలో బీసీలకు రిజర్వేషన్ల సందర్భంగా అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపాయి. ఇప్పుడు ఆ రకంగా అమలు చేయపోతే .. ఆ పార్టీలకు బీసీలు దూరమయ్యే అవకాశం ఉంటుంది. బీసీలకు స్థానిక సంస్థల్లో చట్ట ప్రకారం ఇప్పటికే 22-23 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. దీనిని చట్టపరంగా 42 శాతంకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. చివరకు హైకోర్టు స్టే ఇచ్చింది. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు ప్రకారం నడుచుకోవాలని సూచన చేసింది. ఈ క్రమంలో వచ్చే మార్చిలోగా పంచాయతీల్లో పాలక వర్గాలు కొలువుదీరకపోతే ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన దాదాపు రూ.3 వేల కోట్లు ల్యాప్స్ కానున్నాయి. ఫలితంగా పంచాయతీ ఎన్నికల్లో 50 శాతంలోపే రిజర్వేషన్లతో ఎన్నికలకు ప్రభుత్వం వెళ్తున్నది.

# ఇక డిజిటల్ వాట్సాప్ సేవలు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు సేవలను మరింత సులభంగా అందించేందుకు ఒక విప్లవాత్మక చర్యగా మీ సేవా సర్వీసులను వాట్సాప్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రవేశ పెట్టింది. ఐటీ ,పరిశ్రమల మంత్రి డి. శ్రీధర్ బాబు లాంఛనంగా ఈ సౌకర్యాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చాలా సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తోంది. ఫిర్యాదులు, దరఖాస్తులు వాట్సాప్ ద్వారా చేసుకునే అవకాశం కల్పించింది. ప్రభుత్వ సేవలు చాలా వరకు వాటా?సప్‌లో అందుతున్నాయి. తిరుమల సేవల కూడా వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఇక ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో 'మీ సేవ' సేవలను ఆధునికరించడంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పౌరులు మీ సేవ సెంటర్లకు పదేపదే వెళ్లకుండానే వాట్సాప్ ద్వారా దరఖాస్తుల స్థితి, సర్టిఫికేట్లను నేరుగా చెక్ చేసుకోవచ్చు. దరఖాస్తు ఆమోదం పొందిన వెంటనే సర్టిఫికేట్ లింక్ వాట్సాప్‌లో వస్తుంది. పౌరులు ఆ లింక్ ద్వారా డాక్యుమెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ప్రింట్ చేసుకోవచ్చు. ఈ విధానం ద్వారా మీ సేవ సెంటర్లపై ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందించడం వల్ల ప్రజలకు సమయం, ప్రయాణ వ్యయం ఆదా అవుతాయి. అదనంగా అధికారులకు కూడా పని సులభం అవుతుంది. దరఖాస్తు స్థితి రియల్‌టైమ్‌లో కనబడటంతో అవినీతి అవకాశాలు తగ్గిపోతాయని భావిస్తున్నారు. ఇది రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు కొత్త ప్రమాణంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సౌకర్యాన్ని తెలంగాణ ఐటీ, సేవలు శాఖ రూపొందించింది. సేవలు మొబైల్ ఆధారితంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇప్పటికే 'తీ?హబ్', 'తీ?వర్క్స్', 'తీ?వాలెట్' వంటి పథకాలను విజయవంతంగా నడుపుతోంది. వాట్సాప్ మీ సేవ అందించడంతో ప్రజల చేతుల్లో ప్రభుత్వం అనే నినాదం మరో అడుగు ముందుకేసినట్లవుతోంది. సాంకేతికతను పాలనలో వినియోగించడం తెలంగాణ ప్రభుత్వానికి కొత్త విషయం కాదు. అయితే వాట్సాప్ వేదికగా ప్రభుత్వ సర్టిఫికెట్ల డెలివరీ ప్రారంభం కావడం దేశవ్యాప్తంగా అందరికీ ఆదర్శంగా మారే అవకాశం ఉంది. మెటా , మీసేవా సంయుక్త భాగస్వామ్యంతో అమలులోకి వచ్చిన ఈ కొత్త వ్యవస్థ, 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580కి పైగా సేవలను సాధారణ చాట్ ఇంటర్‌ఫేస్ ద్వారా అందుబాటులోకి తెచ్చింది. వాట్సాప్‌లో మీసేవా సేవలు ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల చేతిలోకి తీసుకువస్తున్నామని శ్రీధర్ బాబుతెలిపారు. ప్రభుత్వం టెక్నాలజీ ద్వారా సమయాన్ని ఆదా చేసి, పారదర్శకతను పెంచుతుందన్నారు. ఈ సర్వీస్ త్వరలో తెలుగు, ఉర్దూ భాషల్లో అందుబాటులోకి వస్తుందని, వాయిస్ కమాండ్ ఫీచర్‌తో కూడా ప్రజలు సేవలు పొందవచ్చున్నారు. మీసేవా వాట్సాప్ సర్వీసులు అధునాతన కన్వర్సేషనల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డ్రివెన్ ప్లాట్‌ఫారమ్‌పై ఆధారపడి ఉన్నాయి. ప్రజలు ఒక్క వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ పంపితే హాల్ టికెట్లు, వెదర్ ఇన్ఫర్మేషన్, ప్రభుత్వ అలర్ట్‌లు, బస్ టికెట్ బుకింగ్‌లు వంటి సేవలు చాట్ ద్వారానే పొందవచ్చు. మొత్తం 38 ప్రభుత్వ విభాగాలు రెవెన్యూ, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, ఎడ్యుకేషన్ మొదలైనవి నుంచి 580కి పైగా సేవలు ఇప్పుడు ఈ ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేక వాట్సాప్ బిజినెస్ అకౌంట్ నెంబర్‌ను త్వరలో ప్రకటిస్తారు. ఆ నెంబర్‌కు మెసేజ్ పంపితే ఏఐ చాట్‌బాట్ సేవల లిస్ట్ చూపిస్తుంది. సర్వీస్ కోసం కమాండ్ టైప్ చేసి, అవసరమైతే డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సర్వీస్ పూర్తయిన తర్వాత డిజిటల్ సర్టిఫికెట్ లేదా కన్ఫర్మేషన్ మెసేజ్ వస్తుంది. హాల్ టికెట్లు, వెదర్ అప్‌డేట్‌లు, ప్రభుత్వ అలర్ట్‌లు, బస్ టికెట్ బుకింగ్‌లు మొదలైనవి త్వరలో అందుబాటులోకి వస్తాయి. మీసేవా సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేదు. స సంవత్సరానికి 1.5 కోట్ల ట్రాన్సాక్షన్లు జరిగే మీసేవా వ్యవస్థకు ఇది భారీ ఊరటగా చెప్పుకోవచ్చు. టెక్నాలజీ ఫలాలను రాష్ట్రంలోని మారుమూల ప్రాంతంలో ఉన్న చివరి వ్యక్తి వరకూ చేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు. దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్ ఛేంజ్, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, తెలంగాణ ఇన్నోవేషన్ హబ్ తో 'డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్'లో తెలంగాణ ఒక బెంచ్ మార్కెట్ ను సెట్ చేస్తోందని మంత్రి అన్నారు. మెటా, తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేశాయి. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను సులభంగా అందించడం ద్వారా మేము డిజిటల్ ఇంక్లూజన్‌కు కృషి చేస్తున్నాం. తెలంగాణలో 10 కోట్లకు పైగా వాట్సాప్ యూజర్లు ఉన్నారు, వారందరూ ఇప్పుడు మీసేవా ప్రయోజనం పొందవచ్చు . ఈ సౌకర్యం త్వరలో పూర్తిగా అందుబాటులోకి వస్తుంది.

# 30 వేల ఎకరాల్లో ఫోర్త్ సిటీ

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో జరిగిన అర్బన్ డెవలప్‌మెంట్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 30 వేల ఎకరాల్లో నిర్మించనున్న 'భారత్ ఫ్యూచర్ సిటీకి' కేంద్రం నుంచి పూర్తి సహకారం అందించాలని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌ను కోరారు. అంతేకాకుండా.. మూసీ పునరుజ్జీవం, ఆర్‌ఆర్‌ఆర్, మెట్రో రైలు విస్తరణ వంటి కీలక ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 9న 'తెలంగాణ విజన్ 2047' విడుదల చేస్తామని.. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం వాటా లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం తెలిపారుతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో జరిగిన పట్టణాభివృద్ధి ప్రాంతీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో పాటు పలు రాష్ట్రాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ అభివృద్ధికి, ముఖ్యంగా ప్రతిష్టాత్మక 'భారత్ ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టుకు కేంద్రం నుంచి తక్షణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భారీ పట్టణాభివృద్ధి ప్రాజెక్టు కేవలం తెలంగాణకే కాకుండా.. యావత్ దేశానికే



ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అన్నారు. అయితే.. ఈ ప్రాజెక్టును విజయవంతం చేయడానికి, ప్రామాణిక అనుమ తులు , నిధుల మద్దతు విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం కావాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఉద్దేశించిన మూడు కీలక ప్రాజెక్టులకు కేంద్ర అనుమతులు తక్షణమే ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు. అందులో మొదటిది మూసీ పునరుజ్జీవం. హైదరాబాద్‌లోని మూసీ నదిని పునరుద్ధరించి, నదీ తీరాన్ని అభివృద్ధి చేసే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు అనుమతి.గర్భంలోనే కవలు మృతి, కాసేపటికే భార్య కూడా.. ఆ బాధను తట్టుకోలేక భర్త ఆత్మహత్య, గుండెలు పిండేసే విషాదంరెండోది రీజినల్ రింగ్ రోడ్డు . నగర శివార్లలో భారీ ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఉద్దేశించిన రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి త్వరగా నిధులు కేటాయించాలని కోరారు. మూడోది మెట్రో రైలు విస్తరణ. నగర రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి మెట్రో రైలు మార్గాల విస్తరణకు అనుమతి.దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. భారతదేశం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలక్ష్యాన్ని చేరుకోవడంలో తెలంగాణ రాష్ట్రం 10 శాతం వాటాను అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాలను చేరడానికి, డిసెంబర్ 9న 'రైజింగ్ తెలంగాణ విజన్ 2047' డాక్యుమెంట్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇంకా.. పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను ప్రోత్సహించడానికి, రాబోయే మూడేళ్లలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులనే నడుపుతామని హామీ ఇచ్చారు. ఈ విధంగా అన్ని రంగాలలో తెలంగాణను ఆదర్శంగా నిలబెట్టడానికి కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు

## బీ కేర్‌ఫుల్!

-మొదటిపేజీ తరువాయి

తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉన్నదని తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-యూలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.8 డిగ్రీలు, రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, చలిగాలుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరించారు.

**బంగాళాఖాతంలో వరుస అల్పపీడనాలు**

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 19నాటికి దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉన్నదని ప్రకటించింది. దీని ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 24 నుంచి 27వరకు తెలంగాణ, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. చలికి వర్షాలు తోడైతే ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలుంటాయని.. చిన్నారులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

## బీజేపీపై తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెడతాం

-మొదటిపేజీ తరువాయి


వేశామని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తల మీద ఇష్టారీతిన పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీపై తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెడతామని హెచ్చరించారు. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదని ఆయన అన్నారు.

## ఇందిరమ్మే స్ఫూర్తి.. కోటి మందికి చీరలు

-మొదటిపేజీ తరువాయి

మహిళలకు ఇందిరమ్మ చీరలను ప్రభుత్వం పంపిణీ చేయనుంది.
ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిన సమయంలో ఇందిరా గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎంతో కృషి చేశారు. బ్యాంకుల జాతీయం, అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తెచ్చి పేదలకు భూములు పంచినా, పేదలకు ఇండ్లు కట్టించినా అది ఇందిరమ్మకే సాధ్యమైంది. పాకిస్తాన్‌తో యుద్ధం సమయంలో ధీటుగా నిలబడి ఎదుర్కొన్న ధీశాలి ఇందిరమ్మ. దేశానికి బలమైన నాయకత్వం అందించిన ఘనత ఇందిరాగాంధే. ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. మహిళలకు పెట్రోల్ బంక్‌లు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలని యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులని చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తుంది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు ఓనర్లను చేశాం. సోలార్ ప్లాంట్ మహిళలకే ఇస్తున్నాం. ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నాం. మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్లు కూడా ఆడబిడ్డలకే ఇస్తున్నాం. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. ఇందిరమ్మ జయంతి రోజున ప్రారంభించిన ఈ కార్యక్రమం డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేస్తాం. మార్చి 1 నుంచి 8 న మహిళా దినోత్సవం వరకు పట్టణ ప్రాంతాల్లో పంపిణీ చేస్తాం. ఎవరూ ఆందోళన చెందొద్దు.. ప్రతీ ఆడబిడ్డకు చీరను అందిస్తాం. మొదటి విడతలో 65 లక్షల చీరలు పంపిణీ చేయబోతున్నాం. చీరల ఉత్పత్తికి సమయం పడుతున్న నేపథ్యంలో రెండు విడతలుగా చీరలను పంపిణీ చేస్తున్నాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్ గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలి అని పిలుపునిచ్చారు.వైఎస్సార్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసింది. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని నేను చెప్పాను. లబ్ధిదారులకు తప్పకుండా ఇళ్లు కట్టిస్తాం. ఇందిరా గాంధీ పాలన దేశానికి దిక్సూచి' అంటూ వ్యాఖ్యలు చేశారు.

## ఇక రైతుల ఇంటికే పాస్ పుస్తకాలు



**మహబూబ్ నగర్ :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్లు చేసుకున్న దాదాపు 5 వేలకు పైగా రైతులకు గత మూడు నెలలుగా పట్టాదారు పాసుపుస్తకాలు అందడం లేదు. ఈ జాప్యం వల్ల రైతులు బ్యాంకు రుణాలు, రైతు భరోసా, పీఎం కిసాన్ వంటి సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఆలస్యమైనా పాసుపుస్తకాలు అందరికీ తపాలా ద్వారా సరఫరా అవుతాయని.. రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని కొల్లాపూర్ ఆర్డీవో భన్సీలాల్ హామీ ఇచ్చారు.ప్రస్తుతం భూముల రిజిస్ట్రేషన్లు ఎక్కువగానే కొనసాగుతున్నప్పటికీ.. సంబంధిత రైతులకు సకాలంలో పట్టాదారు పాసుపుస్తకాలు అందకపోవడం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల వ్యాప్తంగా ప్రధాన సమస్యగా మారింది. ఈ ఆలస్యం కారణంగా రైతులు ముఖ్యంగా బ్యాంకుల నుంచి రుణాలు పొందలేక, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత మూడు నెలలుగా భూముల రిజిస్ట్రేషన్లు చేసుకున్న వేలాది మంది రైతులకు పాసుపుస్తకాలు సరఫరా కావడం లేదు. మండల రెవెన్యూ కార్యాలయాల్లోని భూభారతి పోర్టల్ ద్వారా 5 వేలకు పైగా కొత్త రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీరందరికీ కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందాల్సి ఉంది. ఈ పాసుపుస్తకాలు లేకపోతే రైతు భరోసా, పీఎం కిసాన్, పంట రుణాలు , విత్తన రాయితీలు , ఎరువులు, వ్యవసాయ యంత్ర సామగ్రి రాయితీలు వంటి ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రామాణిక పత్రంగా ఉండదు. దీంతో రైతులకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతోంది.సాధారణంగా రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక నెలలోపే తపాలా ద్వారా కొత్త పాసుపుస్తకాలు రైతులకు చేరాలి. కానీ సాంకేతికపరమైన లేదా ప్రింటింగ్ సంబంధిత సమస్యల వల్ల గత మూడు నెలలుగా పాసుపుస్తకాల జారీలో జాప్యం జరుగుతోంది. కొంతమంది రైతులు మీ-సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతూ మళ్లీ దరఖాస్తు చేసుకుని ఆర్థికంగా నష్టపోతున్నారు. మరి కొంత మంది కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్నారు.రైతుల ఆందోళనపై కొల్లాపూర్ ఆర్డీవో భన్సీలాల్ స్పందిస్తూ కీలక ప్రకటన చేశారు. తహసీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకం అందజేయబడుతుందని ఆయన హామీ ఇచ్చారు. పాసుపుస్తకాలు చిరునామాకు తపాలా ద్వారా రావడంలో కొద్దిగా ఆలస్యం జరిగినా.. ఎవరూ ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. సాంకేతిక సమస్యలు పరిష్కారమైన వెంటనే జారీ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు.ప్రభుత్వపరంగా భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమం పూర్తి అయిన తర్వాత కూడా ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కావడం ఆందోళన కలిగిస్తోంది. అధికారులు ఈ జాప్యాన్ని త్వరగా పరిష్కరించి.. రైతన్నలకు రుణాలు, సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

# సంపాదకీయం

## వైద్యులకు, రోగులకు వారధులు ఫార్మసిస్టులు

ప్రజలు, ప్రభుత్వాలు ఫార్మసిస్ట్ ల గురుతర సేవలను గుర్తించటానికి, ఫార్మసిస్ట్ లు తమను తాము పునరంకితం చేసికొనటానికి ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐపిఏ) నవంబర్ మూడవ వారాన్ని జాతీయ ఫార్మసీ సప్తాహం గా ప్రతి ఏటా పాటిస్తున్నది. అంటే జాతీయ ఫార్మసీ వారోత్సవాలను నవంబర్ 16, నుండి నవంబర్ 22 వరకు ఏటా జరుపు కుంటారు. ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు ఢిల్లీ ఫార్మాస్యూటికల్ ట్రస్ట్ సంయుక్తంగా వృత్తిపరమైన ఔషధ తయారీదార్ల ప్రతిష్టను పెంచడమే లక్ష్యంగా వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఔషధం లేనిది చికిత్స లేదు. ఔషధ పరిశోధన, ఆవిష్కరణ, ఉత్పత్తి, పంపిణి, నిలువ, వితరణ, పర్యవేక్షణ, గుణదోష నిర్ధారణ వంటి అన్ని దశలు ఫార్మసిస్ట్ ల పరిధిలోని అంశాలు. భారతదేశంలో 11.25 లక్షల ఫార్మసిస్ట్ లు నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్నారు. దేశంలోని ఫార్మసిస్ట్ లందరికి 1939లో ఏర్పడిన ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐపిఏ) ప్రాతినిధ్యం వహిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని డ్రగ్ టెక్నికల్ అడ్వైసరీ బోర్డ్ సభ్యురాలుగా ఐ పి ఏ ప్రభుత్వానికి మార్గదర్శనం చేస్తుంది. ఐరోపా ఖండ వాసుల వలసలతోనే దేశంలోనికి అలోపతి వైద్యం ప్రవేశించింది. ఫార్మసి వృత్తి బ్రిటన్ లో అపోతెకరీ నుంచి, కెమిస్ట్ డ్రగిస్ట్ వంటి దశలను దాటి ఫార్మసిస్ట్ గా పరిణమించింది. దేశంలో మొదటి అలోపతి జెనరల్ హాస్పిటల్ 1664లో మద్రాస్ లో ఏర్పాటు కాగా, మొదటి కమ్యూనిటి ఫార్మసి 1811లో కోల్‌కతాలో ప్రారంభం అయింది. ఆసియా లోనే తొలి ఫార్మసి కళాశాల గోవా లోని పంజింలో 1842లో పోర్చుగీస్ ప్రభుత్వం వారిచే ప్రారంభమైంది. ఆరోగ్యంపై ప్రతి వారికీ శ్రద్ధ ఉండడం సహజం. ఆరోగ్యం కోసం ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ నానా పాట్లు పడుతుంటారు. చికిత్స కన్నా, నివారణే నయమని, ఇప్పుడిప్పుడే చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏ చిన్నపాటి రోగం వచ్చినా, వెంటనే మందులు తీసుకుంటున్నారు. ఆరోగ్య మెరుగుదలలో మందులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇంతకూ మందులను ఎవరు మెరుగు పరుస్తారో, ఎవరు తయారు చేస్తారో తెలుసా? ఫార్మాసిస్టులు. వైద్య బృందంలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యత ఎంతో ఉంది. చికిత్స, ఉత్పత్తులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా రోగులకు ఆరోగ్య సేవలను మెరుగు పరచడం ఔషధ నిపుణుల ప్రాథమిక లక్ష్యం. వాస్తవానికి ఫార్మాసిస్టు రెండో వైద్యుడిగా పరిగణించ బడతాడు. రోగులకు కావాల్సిన మందులను, ఏ రోగికి ఎంత మోతాదులో కావాలో నిర్ధారిస్తాడు. అంతేకాదు వాటి వల్ల ప్రయోజనాలు కలిగేలా చేస్తాడు. దుష్ప్రభావాలు కలగకుండా మార్గ నిర్దేశాలు చేస్తాడు. క్లినికల్ ఫలితాలను మెరుగు పరచడానికి మందులు వాటి వాడే పద్ధతిని, సురక్షితమైన వాడకాన్ని కూడా ప్రోత్సహిస్తాడు. ప్రపంచం లోని ప్రతి ఒక్క రోగికీ అందరికీ సురక్షితమైన మరియు సమర్థ వంతమైన మందులు అందించేందుకు అనుక్షణం ఫార్మా సిస్టులు కృషి సల్పుతారు. ఔషధాల వాడకాన్ని మెరుగు పరచి, రోగుల భద్రతను నిర్ధారించే మరియు పరిరక్షించేందుకు ఫార్మాసిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారు. ప్రజల ఆరోగ్య భద్రత రీత్యా మెడిసిన్స్ లోని లోపాలను తగ్గించేందుకు ఫార్మా సిస్టులు ఎక్కువగా కృషి చేస్తారు. ఫార్మాసిస్టులు వారి విస్తృత జ్ఞానం మరియు నైపుణ్యాన్ని ప్రజల ఆరోగ్యాల కోసం ఉపయోగిస్తారు. ఏ ఒక్క రోగిని హాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందనే విషయాన్ని అనుక్షణం గుర్తుంచుకుని, పని చేస్తారు. వారు తయారు చేసిన మెడిసిన్స్ నుండి ఉత్తమ ఫలితం వచ్చేలా చాలా కృషి చేస్తారు. చాలా మంది వారి పని, తాము సూచించిన మందులను అప్పగించడమే అనుకుంటారు. కానీ జ్ఞానం, అనుభవ పరంగా వారు డాక్టర్ కంటే ఏ మాత్రం తక్కువ కాదు. ఫార్మాసిస్టులకు మెడిసిన్స్, వాటి దుష్ప్రభావాల గురించి సంపూర్ణ అవగాహన ఉంటుంది. ప్రధానంగా వైద్యుల వద్దకు వెళ్లలేని, వైద్యం చేయించుకోలేని నిరు పేదలకు, ఔషధాలను అందించడం లోనూ వారు ఎక్కువ బాధ్యత వహిస్తారు. ఫార్మాసిస్టును కూడా ఒకరకంగా వైద్యుడి లాగే తెల్లటి కోటు ధరించి, మందులు పంపిణీ చేసే ఆరోగ్య సంరక్షక నిపుణుడిలా భావించ వచ్చు. కాని ఔషధ పంపిణీకి మించి ఫార్మాసిస్టు పాత్ర విస్తరిస్తుందని మనం తెలుసుకోవాలి. రోగులకు హాని లేదా మరణానికి మరో ప్రధాన కారణం ఔషధ లోపం అని కొన్ని అధ్యయనాలు చెపుతున్నాయి. లోపం తరచుగా శాశ్వత అవయవ నష్టం, పక్షవాతం లేదా మరణానికి దారి తీస్తుంది. ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ 2009 ఇస్తాంబుల్ (టర్కీ)లో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఫార్మసీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో గుర్తించింది. 1912 సంవత్సరం లోనే సెప్టెంబర్ 25న ఫార్మాసిస్టు డే జరుపు కోవడానికి ఎంపిక చేయ బడి, అప్పటి నుండి ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ ప్రారంభించ బడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ వ్యాప్తంగా కనీసం 2.6 మిలియన్ ఫార్మసిస్టులు ఇతర ఫార్మాస్యూటికల్ సిబ్బంది ఉన్నట్లు అంచనా వేసింది. ఆరోగ్య కరమైన జీవనానికి సలహా ఇవ్వడం, వ్యాధిని నివారించడానికి టీకాలు వేయడం మందులు సరిగ్గా తీసుకునేలా చూడడం, తద్వారా వ్యాధులను చక్కగా నయం చేయడం, జీవిత నాణ్యతను మెరుగు పరచడం, సురక్షితమైన మరియు సమర్థ వంతమైన మందులు మరియు వ్యాక్సిన్లను అభివృద్ధి చేయడం ద్వారా ఔషధ శాస్త్రవేత్తలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేస్తున్న సేవలు అమోఘం. జాతీయ ఫార్మాసిస్ట్ వారోత్సవం అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అందరూ ఫార్మాసిస్టుల సేవలను గుర్తించి, ఔషధ తయారీ నుండి, వలసిన వారికి పంపిణీ, మందులు వాడే విధానం వరకు, అసమాన, అమూల్య సేవలు అందిస్తున్న, వారి ప్రతిభావంత మైన పాత్రకు సముచిత గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలి. ప్రధానంగా ప్రస్తుత పరిస్థితులలో కరోనా వైరస్ యొక్క వ్యాప్తిని ఆపడానికి ఫార్మసిస్ట్‌లు అవిశ్రాంతంగా కృషి వెల కట్టలేనిది. ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం, పంపిణీ చేయడం, కుటుంబ సభ్యులకు దూరంగా, స్వార్థం మరిచి, మానవ సేవే పరమార్థంగా, ఈ క్లిష్ట సమయంలో ఫార్మసిస్టులు చేస్తున్న సేవలకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించి, కృతజ్ఞతలు ప్రకటించాల్సిన సమయం ఇది.

# బాలలచే వెట్టిచాకిరీ దారుణం



ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 20న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కలిగించి, పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం నిర్వహించబడుతున్నది. 1954, డిసెంబరు 14న ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 1956 నుంచి ప్రపంచ బాలల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం వేడుకగా నిర్వహించాలని అన్ని దేశాలకు సూచించింది. 1959, నవంబరు 20న ఐక్యరాజ్య సమితి జనరల్ శాసనసభ బాలల హక్కుల ప్రకటనను ఆమోదించింది..1989, నవంబరు 20న బాలల హక్కులపై సంప్రదాయ ఆచరణను ఆమోదించింది. చాలా దేశాలు ఐక్యరాజ్య సమితి జనరల్ శాసనసభ సూచించిన నవంబరు 20న ప్రపంచ బాలల దినోత్సవంగా పాటిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరి కొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం.యజమానులు చెప్పిందేచట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ – ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరిపోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజ మాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగ జేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియ మించడం నిషేధించా లని రాజ్యాంగం ఆదేశిం చింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలా మంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మికుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠ శాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొం దించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాల కార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.

# సాహిత్యానికి గిరిజా మనోహర్ సేవలు

తెలంగాణకు చెందిన నటులు, కవి, రచయిత, ప్రముఖ ప్రాసంగికులు, ప్రయోక్త, సాహితీ సేవకులు గన్నమరాజు గిరిజా మనోహర బాబు గురించి తెలంగాణలో తెలియని సాహిత్యాభిమానులు ఉండరంటే అతశయోక్తి లేదేమో. 1951 నవంబరు 20 న మహబూబ్ నగర్ జిల్లా ఆలంపూర్‌లో శకుంతలమ్మ, రామేశ్వర్ రావు దంపతులకు ఆయన జన్మించారు. ఆలంపూర్, పాలెంలలో ప్రాథమిక , ఉన్నత విద్యాభ్యాసాలు పూర్తి చేసి, ఉస్మానియా విశ్వ విద్యాలయం , హైదరాబాద్ నుండి ఎం ఏ. తెలుగులో పట్టా పొందాడు. జూనియర్ లెక్చరర్‌గా 6 జనవరి 1978 జనవరి 7 న ఉద్యోగంలో చేరి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు గా పదోన్నతి పొంది 33 సంవత్సరాల పాటు సత్తుపల్లి, ఖమ్మం, వర్ధన్నపేట, మహబూబాబాద్ , హుజురాబాద్, హనుమకొండ పట్టణాల్లో విధులు నిర్వర్తించారు. 2009 ఆగష్టు 31 న ఉద్యోగ విరమణ పొందారు. హన్మకొండలో 1996లో ప్రారంభింప బడిన "సహృదయ" సాహిత్య సాంస్కృతిక సంస్థకు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా గత ఇరవై నాలుగేళ్ళు సేవలందించి ప్రస్తుతం ఆ సంస్థ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పండితులను ఆహ్వానించి "మహాభారత దర్శనం" పేరిట పద్దెనిమిది పర్వాల పై పద్దెనిమిది మంది పండితులతో ప్రసంగాలు ,"భాగవత సుధా స్రవంతి " పేరిట ద్వాదశ స్కంధాలపై పన్నెండు మంది పండితులతో ప్రసంగాలు," రామ కథా పరిమళం" పేరిట కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విరచిత రామాయణ కల్పవృక్షంపై పది రోజుల పాటు ప్రసంగాలు, "ఉపనిషచ్చంద్రిక " పేరిట దశోపనిషత్తులపై పదిమంది పండితులతో పదిరోజుల ప్రసంగాలు "గీతామృతం" పేర భగవద్గీత లోని పద్దెనిమిది అధ్యాయాలపై పద్దెనిమిది మంది విద్వాంసులతో ప్రసంగాలు, "వేద సూక్త కౌముది " పేరుతో పది రోజులపాటు వేద సూక్తాల పై ప్రముఖులతో ధార్మిక ప్రసంగాలు,"రామాయణం – మానవ ధర్మము"అనే అంశం పై బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు తో ప్రవచనాలు సహృదయ పక్షాన ఏర్పాటుచేసి విజయవంతంగా నిర్వహిం చారు .. సహృదయ పక్షాన వందల సంఖ్యలో గ్రంథావిష్కరణ సభలు, సాహిత్య సమావేశాలు ,కవిసమ్మేళనాలు, చర్చా గోష్ఠులు నిర్వహిం చడమే గాక వ్యక్తిగతంగా జాతీయ స్థాయిలో జరిగిన అనేక కళాశాలల సదస్సులలో వివిధ అంశాలపై పత్ర సమర్పణలు చేశారు. వీటిలో కొడాలి సుబ్బారావు – హంపీ క్షేత్రము, కళా పూర్ణోదయము – ఆధునిక రచనా దృక్పథము, తిలక్ రచనలు, పద్యాన్ని ప్రజాపక్షం చేసిన దాశరథి , ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి కావ్యాలు, గోపీనాథ రామా యణం, కాళోజీ ఆత్మకథ,"కాళోజీ"జీవన గీత', తెలంగాణ కథ– స్థానికత, వేయిపడగలు – ప్రకృతి, మానవుడు, నవీన్ నవలలు – చారిత్రక దృక్కోణము, కుబ్జా విలాసము, పండరి నాథ రామాయణం – వర్ణనలు, అలంకారములు , శ్రీశ్రీ అనంతం– ఒక దృష్టి .... మొదలైన సుమారు 50 అంశాలకు పైగా ఆధునిక ప్రాచీన సాహిత్యానికి సంబంధించిన వివిధ విషయాలపై సమర్పించిన పత్రాలు ఉన్నాయి.తెలుగు రాష్ట్రాల లోని అనేక పట్టణాలలో ప్రదర్శించిన "శతక కవుల గోష్ఠి, ప్రతాప రుద్ర సభ, రామసభ, పోతనవిజయం, కృష్ణా పత్రిక దర్బారు, వందే మాతరం, భువన విజయం, ఇంద్ర సభ, పుష్కర సభ, బ్రహ్మసభ, గణపతి విజయం, గోలకొండ విజయం " వంటి పలు సాహిత్య రూపకాల్లో చారిత్రక కవుల పాత్రధారణ చేశారు. తిరుమల బ్రహ్మోత్స వాలలో, పుష్కరాల సందర్భాలలో శ్రీరామనవమి మొదలైన పలు ఇతర ప్రత్యేక సందర్భలలో జరిగిన ఎన్నో కార్యక్ర మాలలో అనేక పర్యాయాలు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఆయన పొందిన సత్కారాల్లో సాహితీ విరించి బిరుదు, తో బాటు తెలుగు విశ్వవిద్యాలయం వారి కీర్తి పురస్కారం , దేవరకొండ బాలగంగాధర తిలక్ పురస్కారం, (తణుకు) సంకీర్తన వారి జీవన సాఫల్య పురస్కారం (హైదరాబాదు), తెలుగు భాషా దినోత్సవ పురస్కారం, జాతీయ సాహిత్య పరిషత్ పురస్కారం, స్వరసుధ వారి సత్కారం, కళా వాహిని సత్కారం, స్వర రవళి వారి సత్కారం, శాంతిదూత పురస్కారం, శాతవాహన విశ్వ విద్యాలయం పురస్కారం ప్రధానమైనవి. ఆయన సంపాదకత్వంలో రసహృదయ , కథకు శతమానం , శతక సాహిత్యం – సామాజిక నైతిక విలువలు , యువజన విజ్ఞానము (రెండవ ముద్రణ సురవరం ప్రతాపరెడ్డి ) , శతపత్రము (రెండో ముద్రణ – గడియారం రామకృష్ణ శర్మ ఆత్మకథ – కేంద్ర సాహిత్య అకాడెమీ వారి పురస్కారం పొందిన రచనబీ తెలుగు కథ వెలుగులు , ఓరుగల్లు కళా వైభవము తదితరాలను వెలువరించారు. స్వీయ రచనలు :: సాహిత్య సుధ , చయనిక , శతక సమీరం , తెలుగు శతకాలు ( లఘు గ్రంథం ది నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా వెలువరించిన లఘురచన ) , వెలుగుదారి , గన్నమరాజు పీఠికలు తదితర రచనలు చేశారు.

హైదరాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, మహబూబు నగర్ , తిరుపతి, కర్నూలు, వరంగల్, కరీంనగర్, రాజమండ్రి, విశాఖ పట్టణం, బాపట్ల, తాండూరు, వికారాబాద్, సూర్యాపేట, ఎమ్మిగనూరు, ఆదోని, షాద్ నగర్ మొదలైన పలు చోట్లవివిధ సాహిత్య , సాంస్కృతిక , సామాజిక అంశాలను గురించి వందలాది ప్రసంగాలు చేశారు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ లోని 23 జిల్లాల లోని పలు ప్రాంతాలలో సాహిత్య, సాంస్కృతిక, సామాజిక అంశాల పై వందలాది ప్రసంగాలు చేస్తూనే ఉన్నారు.

# రేపటి దిశానిర్దేశకులు బాలలే

నేటి బాలలే రేపటి భావి ప్రపంచ పౌరులు. బాల్యం ఆనందాలకు చిరునామా. బాల్యం సున్నితం, బహు సుందరం. బాల్యం అద్వితీయ అనుభవాల నెలవు. అందరం బాల్యదశ నుండి ఎదిగిన వారమే. కుటుంబ సంతోషాలకు ప్రేరణ చిరునవ్వుల చిన్నారులు. పిల్లలకు ప్రశ్నించడం, తెలుసు కోవాలనే తపన ఉండడం గమనిస్తుంటాం.సమాజంలో ఒక ప్రధాన భాగమైన బాలల భవితను సన్మార్గంలో నిర్మించాల్సిన కనీస బాధ్యత నేటి తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, పౌర సమాజంపై ఉన్నది. నేటి చిన్నారులకు కూడా మనతో సమానంగా మానవ హక్కులు ఉంటాయని గమనించాలి. నేడు బాల్యం ఛిద్రం అయితే రేపటి తరం నిర్వీర్యం అవుతుంది. నేటి బాలల అభ్యున్నతికి తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు సాగితేనే బంగారు భవిష్యత్తు ఆవిష్కృతం అవుతుంది. 2వ ప్రపంచ యుద్ధం తర్వాత విశ్వ బాలల దీన పరిస్థితులను, ముఖ్యంగా యూరోప్ ప్రాంత చిన్నారుల మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టడానికి ఐరాస అంగమైన యూనిసెఫ్ దిద్దుబాటు చర్యలకు పూనుకోవడం జరిగింది. నాడు బాలల హక్కుల పరిరక్షణ సదస్సులో తీసుకున్న తీర్మానం మేరకు పిల్లలకు మానవ హక్కులు ఉంటాయని, వాటిని అమలు చేయాలని, అవగాహన కల్పించాలని, చర్చించి తగు సమాధానాలు వెతకాలని, బంగారు బాటలు వేయాలనే పలు సదుద్దేశాలతో ప్రతి ఏట యూనిసెఫ్ నాయకత్వంలో 20 నవంబర్ రోజున ఐరాస సభ్య దేశాలు "ప్రపంచ బాలల దినోత్సం(వరల్డ్ చిల్డ్రన్స్ డే)" ఘనంగా నిర్వహించడం 1990 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రపంచ బాలల దినోత్సవం –2025 ఇతివృత్తంగా "నేటి పిల్లలపై పెట్టుబడి రేపటి ఉజ్వల భవిష్యత్తుకు పెట్టుబడి" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది. భారత్‌లో ప్రతి నవంబర్ 14న "జాతీయ బాలల దినాన్ని", 01 జూన్‌న "అంతర్జాతీయ బాలల దినం" కూడా పాటిస్తున్నామని మనందరికీ తెలుసు. పిల్లలకు చదువులతో పాటు ఆటపాటలు, లలిత కళల పట్ల ఆసక్తిని గమనించి శిక్షణను ఇవ్వడానికి పెద్దలు చొరవ చూపాలి. ప్రపంచ బాలల హక్కులను నిర్లక్ష్యం చేయడం, అపార్థం చేసుకోవడం, కాలరాయడం నిత్యం జరుగుతూనే ఉన్నాయి. నేటి బాలల సంక్షేమ చర్యలే రేపటి ప్రపంచ ఉజ్వల భవితకు రాచబాటలు మరిచిపోతున్నాం. ఆధునిక ప్రపంచ బాలలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో పేదరికం, ఆకలి కేకలు, పోషకాహారలోపాలు, అవిద్య, సామాజిక మాధ్యమాల దురలవాటు, సహచరుల ఒత్తిడి, స్క్రీన్ టైమ్ అవలక్షణాలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, చదువుల ఒత్తిడి, స్థూలకాయం, శారీరక ఎదుగుదల లోపించడం, అనవసర ఆందోళనలు, భావోద్వేగ సవాళ్లు, లైంగిక వేధింపులు, సురక్షిత నీటి కొరత, బాల కార్మిక అవస్థలు, లింగ–ఆధార హింస, యుద్ధ దేశాల్లో దుష్ప్రభావాలు, వలసల దుఃఖాలు, గృహ వసతులు, పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, వాతావరణ మార్పులతో అనారోగ్యాలు, కాలుష్య ప్రతికూలతలు, కుటుంబ సమస్యలు, అక్రమ రవాణాలు, జాతి వివక్షలు, మానసిక సమస్యలు లాంటివి గుర్తించబడినవి. విశ్వ బాలల హక్కులు ఎలాంటి చర్చలను తావులేనివి. బాలల హక్కులను కావరాయడం అంటే రేపటి వారి ఉజ్వల భవిష్యత్తును పాతరేయడమే. నేడు, రేపు, భవిష్యత్తులో సదా ప్రపంచ మానవాళి సంతోషంగా ఉండాలంటే బాలల పెంపకంలో అతి శ్రద్ధ అనివార్యం. పిల్లల ఆలోచనలు విందాం. వారిలో దాగిన సృజనను ప్రోత్సహిద్దాం. వారి అనుమానాలను ఓపికగా నివృత్తి చేద్దాం. వారి సున్నిత మనసులను ఆప్యాయంగా ఆదరిద్దాం.

# ఏసీ గోదాం మంజూరు చేయాలి

**మంత్రి జూపల్లి కృష్ణారావు కు వినతిపత్రం.**

**వెల్లటూర్ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి.**

**అగ్నిధారన్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండలంలోని కొప్పునూర్ పిఏసిఎస్ కేంద్రంలో ఏసీ గోదాం ఏర్పాటు చేయవలసిందిగా వెల్లటూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి బుధవారం రాష్ట్ర ఎక్సైజ్ పురావస్తు శాఖ జూపల్లి కృష్ణారావు మంత్రికి వినతిపత్రం సమర్పించారు. సహకార సంఘాల సమైక్య ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా, కొప్పునూరు పిఏసిఎస్ కేంద్రం వనపర్తి జిల్లా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గా గుర్తించబడిన విషయాన్ని మంత్రి గారికి వివరించారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఏర్పాటు ద్వారా రైతులు పండించే పంటలకు తాము స్వయంగా ధర నిర్ణయించుకునే అవకాశం, అలాగే సంఘం ద్వారా వివిధ సదుపాయాలు పొందే అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో మండలంలో ఏసీ గోదాం ఏర్పాటు అత్యవసరమని, మార్కెట్‌లో ధరలు తగ్గిన సమయంలో రైతులు తమ పంటలను సురక్షితంగా నిల్వ చేసుకోవడానికి ఇది కీలకంగా ఉపయోగపడుతుందని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం దళారుల ప్రభావంతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ఏసీ



గోదాం రక్షణ కలిగిస్తుందని, మార్కెట్ ధరలు పెరిగినప్పుడు రైతులు లాభదాయకంగా తమ పంటను విక్రయించగలరని తెలిపారు. అదేవిధంగా, ఏసీ గోదాం ద్వారా రైతు సహకార సంఘానికి ఆదాయంలో వృద్ధి జరగడంతో పాటు, స్థానిక స్థాయిలో ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని చెప్పారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సభ్యత్వం ద్వారా రైతులు సమిష్టిగా వ్యవసాయ కార్యకలాపాలను బలోపేతం చేసుకునే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలిస్తామని స్పందించినట్లు శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు.

## గౌతమి ఐటీఐ విద్యార్థులకు ఈవ్ టీజింగ్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి షీ టీమ్, గోదావరిఖని, శ్రీనగర్ కాలనీ లోని గౌతమి ఐటీఐ కాలేజీ విద్యార్థులకు షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి యువతులు భద్రంగా, నిస్సంకోచంగా జీవించేలా తెలంగాణ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీ టీమ్స్ అవగాహన కార్యక్రమాలు శనివారం జరిగింది. మహిళలపై జరిగే ఈవ్ టీజింగ్, హరాస్మెంట్, స్టాకింగ్, సోషల్ మీడియా వేధింపులు వంటి ఘటనలను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలపై అవగాహనా కల్పించారు. ఎస్ ఐ మాట్లాడుతూ...మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, అనగా డ్రగ్స్ మరియు చెడు అలవాట్లకుఅబ్బాయిలు దూరంగా ఉండాలని, అమ్మాయిల జోలికి వెళ్తే ఎలాంటి చర్యలు తీసుకోబడుతాయానీ తెలిపారు. పబ్లిక్ ప్లేసులు, పాఠశాల, కాలేజీలు, బస్ స్టాండ్లు, మార్కెట్లలో గస్తీ, మొబైల్ పట్రోలింగ్ తో పాటు సోషల్ మీడియా ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా ఎలాంటి సంకోచం లేకుండా డయల్ 100, షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని అదేవిదంగా సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదంఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత, మరియు , ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్లటూరు గ్రామంలో వన భోజనాలతో ఐక్యత, స్నేహభావం

**సింగిల్ విండో డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,**


**సుజాతమ్మ టాకారెడ్డి**



**అగ్ని ధార న్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామంలో కార్తీక మాసం సందర్భంగా వెల్లటూర్ గ్రామ శివాలయంలో నిర్వహించిన వన భోజనాలు గ్రామంలో ఐక్యత, స్నేహభావాలను మరింతగా పెంపొందించాయని గ్రామ పెద్దలు టాకా రెడ్డి తెలిపారు. కుల, వర్గ భేదాలకు అతీతంగా గ్రామస్థులు ఒకే చోట చేరి సామూహికంగా భోజనం చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. వన భోజనాల కార్యక్రమాన్ని సుజాతమ్మ టాకా రెడ్డి దంపతులు ముందుండి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని వివిధ వర్గాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వన భోజనాల్లో పెద్దలు, రైతులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పరస్పరం పలకరించుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెల్లటూర్ సింగిల్ విండో డైరెక్టర్ మాట్లాడుతూ, ఇలాంటి సామూహిక కార్యక్రమాలు గ్రామస్తుల మధ్య అప్యాయం, ఐక్యతను పెంచుతాయని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి గ్రామం మరింత అభివృద్ధి దిశగా సాగడానికి ఇలాంటి వన భోజనాలు దోహద పడతాయని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజల అందరి సహకారంతో కార్యక్రమం గ్రామంలో విజయవంతంగా ముగిసింది.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

**చిన్నంబావి ఎస్సై నాగరాజు**



**అగ్ని ధార న్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై నాగరాజు మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాల్లో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేసేందుకు సీసీ కెమెరాలు అత్యంత కీలకమని చిన్నంబావి మండల ఎస్సై తెలిపారు. మండలం లోని వివిధ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి ప్రయోజనాలపై ఆయన గ్రామస్థులతో మాట్లాడారు. ఎస్సై నాగరాజు మాట్లాడుతు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఉంటే నేరాలను సులభంగా నియంత్రించవచ్చు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. ఒకవేళ నేరం జరిగినా రికార్డుల ఆధారంగా నిందితులను వెంటనే గుర్తించడం చాలా సులభం అవుతుంది అని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలు సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. గ్రామాల్లో లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా, రాత్రి పూట మహిళలు, చిన్నపిల్లలు భయపడకుండా తిరగగలిగే వాతావరణం ఏర్పడేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. విలేజ్ సేఫ్టీ సెక్యూరిటీ ప్రోగ్రామ్‌లో భాగంగా ప్రధాన రోడ్లు, రచ్చ కట్ట, గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రజలు ఎక్కువగా కూడే కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఉంటే గ్రామంలో జరిగే ప్రతి సంచలనం రికార్డవుతుందని చెప్పారు. ఒక కెమెరా వెయ్యి మంది పోలీసుల పనితీరుకు సమానం అని ఎస్సై నాగరాజు పేర్కొన్నారు. ఇప్పటికే పలు దొంగతనాలు, దాడులు, ఇతర కేసులను సీసీ కెమెరా ఆధారంగా ట్రేస్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. మీ ఇంట్లో ఉన్న ఆస్తి భద్రంగా ఉందన్న నమ్మకం మీరు గ్రామం. మండలం తాలూకా. జిల్లాగా విస్తరిస్తుంది. గ్రామాలే దేశానికి వెన్నెముక అని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామ పెద్దలు, రైతు కమిటీ, విద్యావంతులు, ఉద్యోగస్తులు, కార్మికులు చందా రూపంలో నిధులు సమకూర్చి ముందుకు రావాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. చిన్నంబావి మండలంలోని 17 గ్రామ పంచాయతీల ప్రజలను ఈ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించాలని ఎస్సై నాగరాజు పిలుపునిచ్చారు.

## ఆదివారాహ ఆలయం లో పూజలు



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** కమాన్ పూర్ శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానంలో కార్తీకమాసంలో బుధవారం సామూహికముగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ కాంతారెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు వరప్రసాదచార్యులు సిబ్బంది కాల్వల సంతు, మల్యాల మల్లేష్ ,ప్రదీప్, నర్సిగం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులు

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**



వెల్దాండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి విగ్రహానికి పూలమాలల తో నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భారత దేశంలో అనేక సంస్థలు ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, పుల్లయ్య,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్, తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జాగో బంజారా అల్ ఇండియా గిరిజన కమిటీ సమావేశం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఢిల్లీలో మారో నంగరా జాగో బంజారా అల్ ఇండియా గిరిజన కమిటీ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి రవీందర్ నాయక్ గిరిజన రాష్ట్ర సేవ సఘం అధ్యక్షులు హన్మ నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతి నాయక్ సేవాలాల్ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ రఘు రామ్ రాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం లక్పతి నాయక్ మాట్లాడుతూ. గల్లీ నుంచి ఢిల్లీ దాకా గిరిజనుల 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. భరతదేశ రాజధాని న్యూఢిల్లీలో ఇందిరా గాంధీ సమాధి వద్ద మాజీ మొట్టమొదటి ప్రధానమంత్రి వర్యులు మరియు తెలంగాణ గిరిజన లంబాడా బంజారాల రిజర్వేషన్ దాత శ్రీమతి ఇందిరా గాంధీ కి జయంతి సందర్భంగా భక్తితో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర నాయకులు బిచియా నాయక్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్ నరేష్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు పత్య నాయక్, మాజీ సర్పంచులు రాములు నాయక్,పాండు నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యా నాయక్, ఉప్ప సర్పంచ్ పాండు నాయక్,శంకర్ నాయక్,లచ్చిరాం, మల్లేష్ నాయక్, రాజేందర్ రాజు రాజకుమార్ శ్రీను భీమన్ పవన్ జగన్ సక్రూ నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీలక్ష్మి బాయ్ నివాళులు అర్పించిన శివాజీ యూత్ సభ్యులు

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ వారిపై వీరోచిత పోరాటం చేసిన "ఝాన్సీ లక్ష్మీబాయి" జయంతి సందర్భంగా చిత్ర పాట వేసి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు శివాజీ యూత్ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ... ఝాన్సీ లక్ష్మీబాయి యొక్క పోరాట ప్రతిమను ప్రతి ఒక్క మహిళ ఝాన్సీ లక్ష్మి ఐడియా సాహసాలను వివరిస్తూ ఆమె యొక్క స్ఫూర్తిని ప్రతి మహిళా సోదరీ సోదరీమణులు ఆదర్శంగా తీసుకొని భారతదేశ ఔనత్యానికి తోడ్పడాలని పిలుపు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో శివాజీ యూత్ కమిటీ సభ్యులకు కంబాల తిరుపతి, శివ, జితేంద్ర యాదవ్ ఆకుల సాయికుమార్,టీంకు ,మోత్కుపల్లి అరుణ్ కుమార్, రామంచ శ్రావణ్ కుమార్ ,సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మరుగు దొడ్ల వద్ద మాస్ క్లీనింగ్

**అగ్నిదారన్యూస్ గోదావరిఖని** బుధవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ప్రజా మరుగు దొడ్ల వద్ద మాస్ క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి సానిటరీ ఇన్స్పెక్టర్ , నాగ భూషణం సంపత్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , వార్డు అధికారులు వార్డు అసిస్టెంట్ లు సానిటరీ జవాన్లు, ఎకో వారియర్స్ ప్రతినిధులు కరుణాకర్ తదితరులు శ్రమదానం చేసి మరుగుదొడ్ల ఆవరణ లోపలా బయటా శుభ్రం చేశారు.

## హాలో మాల.. ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..!



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** ఈ నెల 26 న హాలో మాల... చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు సంఘం నాయకులు కోరారు. మండల కేంద్రం లోని బస్టాండ్ వద్ద మంగళవారం భారత రాజ్యాంగ రచయిత డా, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు హాలో మాల.. ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు ఎస్సీల రిజర్వేషన్ కొరకు మాలలకు జరుగుతున్న అన్యాయాల గురించి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడం కోసం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గం ఇంచార్జి కందుగుల రాజన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాల పోచమల్లయ్య, మాల మహానాడు నాయకులు మట్ట రాజయ్య, దాసరి రామస్వామి, కొండ వెంకటేష్, డబ్బేట రాజేష్, మట్ట నర్సయ్య, పూరేళ్ళ రాజేష్, రాజేందర్, చీటీ తిరుపతి, కందుల రాజయ్య, పోచమల్లయ్య, అంబటి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ పరామర్శతో పాటు అందినంత సాయం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్ :-** కమాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సుభాష్ నగర్కు చెందిన కుందారపు సది-రజిత వాళ్ళ కుమారుడు కుందారపు రాజు కుమార్ (రోహిత్) వయసు 24 సంవత్సరాలు ఇటీవల అకస్మాత్తుగా మరణించిన విషయం తెల్సిన ఫౌండేషన్ ఫౌండర్ వెంకటస్వామి తన సభ్యులతో వెళ్లి మరణించిన రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఈరోజు ఫౌండేషన్ సభ్యులతో నిత్యవసర సరుకులతో పాటు 25 కిలోల బియ్యం అందజేసారు. అలాగే రోహిత్ స్నేహితుడు జూపాక బాను తండ్రి జూపాక శంకర్ కూడా తన వంతు సాయంగా 25 కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు దేవునూరి చంద్రమౌళి, దండె తిరుపతి, చెన్నోజు చంద్రశేఖర్, కుక్క ప్రసాద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు..!



అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ భారత మాజీ ప్రధాన మంత్రి దివంగత ఇందిరా గాంధీ 108 వ జయంతి వేడుకలు బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ సయీద్ అన్వర్, ఏ. ఎం. సి చైర్మన్ వైనాల రాజులు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇందిరాగాంధీ ఆశయ సాధనలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా ....



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామంలో మహమ్మద్ ఇబ్రహీం అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఫ్రెండ్ కుటుంబానికి స్నేహితులు ఆర్థిక భరో సాకల్పించేందుకు, బాల్యమిత్రులు 2000-01 బ్యాచ్ అందరూ ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించారు కుటుంబం భవిష్యత్తు దృష్ట్యా స్థిరమైన ఆర్థిక మద్దతు అవసరమని భావించి, బాల్య మిత్రులందరూ కలిసి 53000 ఆర్థిక సహాయం అందించారు మాట్లాడుతూ మన మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరం. కుటుంబం భవిష్యత్తు భద్రత కోసం 53 000 రూపాయలు అందజేశారు కుటుంబ సభ్యులు స్నేహితుల స్నేహనికి సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిన్నంబావి మండల ఎస్సై నాగరాజు ను ఘన సన్మానం

**శ్రీశైలం నీటి మునక గ్రామాల 98 జీఓ నిర్వాసితులు**



**అగ్ని దా ర న్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండలానికి ఇటీవలే నూతన ఎస్సైగా నియమితులైన ఏ. నాగరాజును శ్రీశైలం నీటి మునక ముప్పు గ్రామాల 98 జీఓ నిర్వాసితులు శాలువా కప్పి మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానించారు. ప్రజలకు మరింత సేవలు అందించాలని, పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించాలని నిర్వాసితులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ చిన్నంబావి మండల పరిధిలోని 17 గ్రామాల, ప్రజలకు అందుబాటులో ఉంటూ, మండల శాంతి భద్రతలను కాపాడేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో శ్రీశైలం నిర్వాసితుల ఉమ్మడి జిల్లాల గౌరవ అధ్యక్షులు పెబ్బేటి నారాయణరెడ్డి, ఎస్. శ్రీనివాసులు, వెంకటంపల్లి నరసింహ, విష్ణు సాగర్, షబిర్ అలీ, రాజు శెట్టి, మద్దిలేటి, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ మహిళా శక్తికి చిరస్మరణ అంజన్ రెడ్డి




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** దేశానికి రాజకీయ స్థైర్యం, మహిళలకు ఆత్మవిశ్వాసం అందించిన నేత ఇందిరా గాంధీని ఈ తరం మరవలేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట అంజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రపంచ రాజకీయ పటంలో భారతకు ప్రత్యేక గుర్తింపు తెచ్చింది ఇందిరా గాంధీ నాయకత్వమేనని, ఆమె ధైర్యం, నిర్ణయసామర్థ్యం ప్రతి భారతీయ మహిళకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తోందని పేర్కొన్నారు. "ఇందిరా అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే ఇందిరా ఈ భావన ప్రజల హృదయాల్లో ఇంకా నిలిచే ఉంది" అని అన్నారు.మహిళా సాధికారతకు, పేదల సంక్షేమానికి, దేశ బలపాటుకు ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటి ప్రభుత్వాలకు కూడా మార్గదర్శకాలని అంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె ఆశయాలను, ఆమె దేశసేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## పేదింటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** పేదింటి ఆడబిడ్డ లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు అన్నారు. బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదగా జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదలకు అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డులు, రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.

## రాంరెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహబూబ్నగర్ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి మరియు ఆమనగల్ వారి సౌజన్యంతో కంటి శుక్లాలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని రామ్ రెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ద్వారా కొన్ని లక్షల మందికి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేయించి పేదవారికి కంటిచూపు సమస్య నుండి తమ వంతుగా లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుండి సేవలు అందించిందని మున్ముందు లయన్స్ క్లబ్ ద్వారా మరెన్నో వైద్య శిబిరాలను నిర్వహించి పేదవారికి వైద్యాన్ని చేరువ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుర్లపల్లి శ్రీధర్,ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల గోపాల్, జిల్లా ఆప్తామిక్ ఆఫీసర్స్ బావండ్ల వెంకటేష్, వీరమల్లా వెంకటస్వామి, లయన్ క్లబ్ సభ్యులు కిషన్,మేకల శ్రీనివాసులు,దారమోని గణేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొప్పునూర్ సింగల్ విండో చైర్మన్ బంగారి నరసింహారెడ్డి**



**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండలంలోని రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం అయ్యవారిపల్లి, కొప్పునూర్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోకూడదు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ. 2400తో గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు వెన్నుదండగా నిలుస్తోంది అని తెలిపారు. రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే పంటను విక్రయించి నష్టాల నుంచి బయటపడాలని సూచించారు.తర్వాత మండలంలోని కొప్పునూర్ గ్రామంలోని పెద్దనట్టు భూమి వద్ద గ్రామ రైతుకమిటీ సభ్యులు, గ్రామ ప్రజలతో మంత్రి జూపల్లి సమావేశమై మాట్లాడారు. 116 ఎకరాల పెద్దనట్టు భూమి కొప్పునూర్ గ్రామ ప్రజల సమిష్టి ఆస్తే. ఎవరూ అపోహలు నమ్మవద్దు. కేసులను రెవెన్యూ అధికారుల నివేదికల ఆధారంగా కోర్టు కొట్టి వేసింది. భూమి హక్కు పూర్తిగా గ్రామానిదేనని కోర్టు తీర్పు ఇచ్చింది అని మంత్రివర్యులు స్పష్టం చేశారు.అలాగే పెద్దనట్టులో రైతులకు ఉపయోగకరమైన వ్యవసాయ గోదాములను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ రైతుకమిటీ సభ్యులు, ప్రజలపై ఉన్న కేసులను కోర్టు పరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సింగిల్ విండో చైర్మన్ బగ్గరి నరసింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెబ్బేటి రామచంద్ర రెడ్డి, మండల సీనియర్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బీచ్‌పల్లి యాదవ్, మాజీ జెడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్, శ్రీలత రెడ్డి, మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, వడ్డేమాన్ బీచ్చన్న సీఈఓ నాగరాజ్ సిబ్బంది తదితరులతో పాటు రైతులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మల్లేష్



**అగ్నిధార న్యూస్,(రామగుండం)** ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మల్లేష్ ఎన్నికయ్యారు. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి .ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం మొండెద్దుల మల్లేశ్,అసాల స్వామి పోటీ చేశారు.128 ఓట్లకుగాను 120 మంది ఓట్లు పాలయ్యాయి. మొండెద్దుల మల్లేశ్ కు 72 ఓట్లు రాగా అసాల స్వామి కి 48 ఓట్లు వచ్చాయి.దీంతో మల్లేష్ 24 ఓట్ల మెజార్టీతో స్వామి పై గెలుపొందారు.త్వరలోనే నూతన కమిటీని ఎన్నుకుంటామని మల్లేష్ తెలిపారు.ట్యాక్సీ అసోసియేషన్ సభ్యుల సమస్యల సాధన కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు.ఓటు వేసి గెలిపించిన సభ్యులందరికీ మొండెద్దుల మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అసోసియేషన్ సభ్యులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ను క్యాంపు ఆఫీస్ లో కలిశారు. ఎమ్మెల్యే మల్లేష్ కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు ముస్క లక్ష్మణ్,బోగోజుల బాపన్న,శ్రీనివాస్,పంజాల తిరుపతి,బేతి రవి,ఇరుగుల వినోద్ మామిడి రాజయ్య,దుర్గం మొగిలి,ఈద రాజమౌళి,బండ రాజయ్య,వేముల సాయి,బొంగోని తిరుపతి జనగామ సాయి,అక్కెపల్లి శ్రీనివాస్,రామగిరి క్రాంతి,మధు,నంది రాకేష్,రావుల సతీష్,రౌతు చంద్రమౌళి,మాతంగి మల్లేశ్,బసాని సంతోష్,పొనగంటి శ్రీనివాస్,తోట మహేందర్,బొడ్డు సుమన్ రామగిరి శ్రీనివాస్,రాసపల్లి శంకర్,గౌరీ మహేందర్,కర్రావుల రామరాజు,తోటపల్లి సతీష్,మామిడి సాయి,గడవెన కుమార్,పులి నేతాజీ పట్టా అనిల్ కుమార్,బండ సతీశ్,ఎండి ఇంతియాజ్ ఎండి.మతీన్‌యాసిర్ ఎస్ కే.జహంగీర్ ఎండి యూసఫ్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో అవినీతి తిమింగలాలు

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** బిఆర్ఎస్‌లో భారీ అవినీతి తిమింగలాలు ఉన్నాయని, మాజీ సీఎం కె.సి.ఆర్ కూతురు కల్వకుంట్ల కవిత బయటపెట్టిన పేర్లపై ఇప్పటివరకు ఒక్కరు నోరు తెరవలేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విమర్శించారు. బుధవారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో జరిగిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ హయాంలో నిర్మించిన పాత ప్రాజెక్టులకు బొక్కలు పెట్టి, పేర్లు మార్చుకుని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమని ఆయన ఎద్దేవా చేశారు. కళాకారులకు గౌరవం ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కళాకారులు ఆటబొమ్మలుగా మారిపోయారని, ఇల్లు లేని పేదలకు ప్రతి గ్రామంలో ఇండ్లను అందించిన ఘనత మాత్రం కాంగ్రెస్‌దేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మొన్నటి ఎన్నికలు కాంగ్రెస్ పట్ల ప్రజల నమ్మకాన్ని చూపించాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్, మహిళల ఫ్రీ బస్ ప్రయాణం, రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఇదేనని చెప్పారు."ఎమ్మెల్యేగా పెద్ద జీతగాడిలా పనిచేస్తా అన్న మాట మీదే నిలుస్తున్నాను. ఎక్కడైనా లోపం ఉంటే నేరుగా నాకు చెప్పండి" అని మేఘారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌తోకే ఓటు వేసి గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రమోదుని రెడ్డి, పుట్టపాకుల మహేష్, పాకనాటి కృష్ణయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గచ్చుబావి అభివృద్ధికి 50.000 వేల రూపాయలు చేయూత

**మాజీ కౌన్సిలర్ బావాండ్ల మంజుల మధు దంపతులు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని ఎంతో పురాతనమైన గచ్చుబావి శిథిలావస్థలో ఉన్నటువంటి స్థితిలో స్థానిక యువత పెద్ద ఎత్తున తరలివచ్చి నిత్యం శ్రమదానం చేస్తున్న సందర్భంలో నేను సైతం మన ప్రాంత వారసత్వ సంపద అయినటువంటి గచ్చుబావి అభివృద్ధికి సహకరిస్తానని ఈరోజు కల్వకుర్తి పట్టణ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు దంపతులు 50 వేల రూపాయలు గచ్చుబావి అభివృద్ధి కమిటీకి అందజేశారు ఈ సందర్భంగా గచ్చుబావి అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ అభివృద్ధి పని చాలా వేగవంతంగా జరుగుతుంది పెద్ద ఎత్తున యువతీ యువకులు ప్రతిరోజు తరలివస్తున్నారు గచ్చిబావి మరియు శివాలయం అభివృద్ధిలో కల్వకుర్తి ప్రాంత ప్రజలు పాలుపంచుకోవాలని ఈ ప్రాంతంలోనే గొప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుకుందామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో నిత్యం సమాధానం చేస్తున్న యువతీ యువకులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఉప్పల ట్రస్టు ద్వారా 3000 అందజేత

**ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలో మాడుగుల చంద్రయ్య అనారోగ్యం తో మరణించారు బుధవారం ఉదయం విషయం తెలుసు కున్న చౌదర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య,మాజీ ఎంపిటిసి పెంటమ్మ,మాడుగుల రామస్వామి బీఆర్ఎస్ నాయకులతో కలిసి మృతునికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఉప్పలచారి టేబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుని దహన సంస్కారాల నిమిత్తం 3000 కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో దుడ్డు మల్లయ్య మహేష్ బాలయ్య రాములు రామస్వామి మల్లయ్య జానయ్య ఆంజనేయులు, శ్రీశైలం, రామచంద్రయ్య లింగం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి చారగొండ మండలాల వారికి స్థానిక శాసన సభ్యులు కసి రెడ్డి నారాయణరెడ్డి సహకారంతో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే బడుగుగు బలహీన వర్గాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారం ద్వారా మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను అందచేయడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు పార్టీ నాయకత్వం ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో నిలబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ్ యాదవ్, పర్వత్ రెడ్డి, కొండల్, లింగమయ్య, దామోదర్ గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని గ్రామాల లబ్ది దారులు పాల్గొన్నారు.

## మరింత ఆలస్యం కానున్న అన్ని బైకుల్లో ఏబీఎస్

అన్ని ద్విచక్ర వాహనాల్లో జనవరి 1 నుంచి యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్స్ (ఏబీఎస్) తప్పనిసరి చేయడానికి ఉద్దేశించిన గడువును కేంద్ర ప్రభుత్వం వాయిదా వేసే అవకాశం ఉంది. ప్రధాన ద్విచక్ర వాహన తయారీ కంపెనీలతో జరిగిన అనేక రౌండ్ల చర్చల తర్వాత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.. ఏబీఎస్ అమలుకు మరింత సమయం కావాలని కంపెనీలు కోరాయి. ఈ ఏడాది జూన్‌లో ఏబీఎస్ తప్పనిసరి నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది.కానీ, ఇంత తక్కువ సమయంలో అవసరమైన మార్పులు చేయడం, విడిభాగాల లభ్యత వంటి సమస్యల గురించి కంపెనీలు ప్రభుత్వానికి వివరించాయి.

# వరి కొయ్యకాలు కాల్చవద్దు

**పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కాంతాలఅలివేణి.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** వరి పండిన తర్వాత పంట చేను కాల్చడం వలన పండించిన నేల తోపాటు పర్యావరణానికి తీవ్ర దుష్ప్రభావాలు కలుగుతాయని పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని,పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కాంతాలఅలివేణి రైతులకు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.పంట అవశేషాల దహనం వలన భూసారం తగ్గుతుంది అన్నారు. భూమిలో ఉండే అన్ని రకాల సూక్ష్మక్రిములు, వానపాములు లాంటి రైతు నేస్తం అయినటువంటి జీవులు చనిపోతాయి అన్నారు. దీనివలన పంటలకు మేలుచేసే భూమిలో ఉండే పోషకాలు, నిరుపయోగంగా మారుతాయి, పర్యావరణం దెబ్బతింటుంది అన్నారు. పంట అవశేషాలకు నిప్పు పెట్టినప్పుడు చాలా రకాలుగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది, విద్యుత్తు సరఫరా జరిగే లైన్లో కింద పంట అవశేషాలను కాలబెట్టడం వల్ల ఎన్నో రకాల ప్రమాదాలు గతంలో జరిగినాయి అన్నారు. సారవంతమైన మృత్తిక ఏర్పడాలంటే ఎన్నో వేల సంవత్సరాల సమయం పడుతుంది. అలాంటి నేలను రైతులు కేవలం పంటల అవశేషాలను కాల్చడం వల్ల వెంటనే మృత్తిక క్రమక్షయం జరుగుతుంది. ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడం వలన



వేసిన పంట ఎదుగుదల మీద ప్రభావం చూపెడుతుంది అన్నారు.రైతు సోదరులు పంట అవశేషాలను కాల్చకుండా పంటను కలియ దున్నడం వలన, వేస్ట్ డీకంపోజర్ లాంటివి వినియోగించి కలియదున్నినప్పుడు తొందరగా పంట అవశేషాలు కుళ్ళిపోయి పంటకి కావలసినటువంటి పోషకాలు అన్ని అందుతాయి అన్నారు. దీని వలన రసాయనిక ఎరువుల



వినియోగం చాలావరకు తగ్గించుకోవచ్చు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని తెలిపారు.

## పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి

# చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలి

**అర్హులైన మహిళలకు అందజేయాలి**

**ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల :** రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించాలని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఇందిరా మహిళా శక్తి పంపిణీపై బుధవారం హైదరాబాదు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్. సీతక్క, వాకిటి శ్రీహరి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108 వ జయంతి సందర్భంగా రాష్ట్రం లోని దాదాపు కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీ చేస్తున్నామని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా "మహిళల ఉన్నతి–తెలంగాణ ప్రగతి" ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పేరిట చీరలను పంపిణీ చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు, అలాగే 18 ఏళ్లు నిండిన ఆడపడుచులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరలు, పట్టణాల్లో 35 లక్షల చీరల చొప్పున మొత్తం దాదాపు కోటి చీరలను పంపిణీ



చేస్తామని చెప్పారు. దీనికి తగ్గట్టు అధికారులు తగు కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఈ చీరల వల్ల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి, చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. అధికారులను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. మహిళల అభ్యున్నతి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని సీఎం తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చి వారిని ప్రోత్సహిస్తుందని వివరించారు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణతో పాటు అనేక రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా, వారిని బస్సులకు యజమానులు చేయడానికి అద్దె బస్సులను కేటాయిస్తున్నామని చెప్పారు 2034 సంవత్సరం నాటికి, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు.

# రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసము, హక్కుల బలోపేతం

**మహిళల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశంలోమంత్రి సీతక్క**

**హైదరాబాద్ :** రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసము, హక్కుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిశలా శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. మహిళల సమస్యలు అనే అంశంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నేడు బేగంపేటలోని ప్రజా భవన్లో నిర్వహించిన ఒక రోజు రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. పలువురు మహిళా ఐఏఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతను రూపుమాపే విధంగా నిపుణులు, మేధావులు, అధికారుల సలహాలు తీసుకుంటామని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత విషయంలో ఎన్నో చట్టాలు ఉన్నా.. సమాజ పోకడల వల్ల కొన్నిసార్లు ఆచరణకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమ హక్కులు తెలుసుకోలేని పరిస్థితి కొన్నిసార్లు ఎదురవుతోందని అంటూ, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళలకు విద్యా, ఉపాధి ఉద్యోగ, భద్రత విషయాల్లో ఎలాంటి ఫెసిలిటీస్ ఇవ్వాలి అన్న అంశాలపై చర్చించి నివేదిక రూపొందించాలని సూచించారు. మహిళా విధానము ఎలా ఉంటే బాగుంటుంది అనే అంశంపై రౌండ్ టేబుల్ కన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకొని,



ఇక్కడ వచ్చే సలహాలు, సూచన ప్రాతిపదికగా మరోసారి త్వరలో భారీ సదస్సును నిర్వహిస్తామని సీతక్క వెల్లడించారు.చిన్నారులు, పిల్లలు, మహిళలు ఉపాధి విద్య అంశాల్లో ప్రభుత్వం ఇంకా ఏమి చేయాల్సి ఉందో తెలుసుకుంటామని చెప్పారు. ఎన్నో ఆటంకాలను చేదించి దేశ ప్రధానిగా ఈ దేశ అభివృద్ధిలో ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలు ఆత్మగౌరవంతో ఎదగాలనీ ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళ ల ఆర్థిక సాధికారత కోసం తమ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు చట్టాలు, విధానాలు తీసుకొచ్చుకునే విధంగా.. మీరిచ్చే సూచనలు సలహాలు ఉపయోగపడుతుందని, ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఒక చర్చ మాత్రమే కాదు..భవిష్యత్తు మహిళా విధానానికి పునాది వేసే చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు శైలజా రామయ్యర్, అనిత రామచంద్రన్, దివ్య , దాసరి హరిచందన లతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖ మహిళా ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, వయోవృద్ధులకు త్వరితగతిన న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు. అక్టోబర్ 1న ఎన్నికల షెడ్యూల్ కారణంగా ప్రస్తుతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. వయోవృద్ధుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వృద్ధుల సామాజిక భద్రతకు సంబంధించిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం ద్వారా వయోవృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను వెను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది వయోవృద్ధుల సమస్యలకు సంబంధించి 200 కు పైగా ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. వారి సామాజిక భద్రతకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి చేసిన పలువురిని జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**సికింద్రాబాద్ :** నియోజకవర్గంలో 56 కుటుంబాలకు మంజూరు అయిన అఓఖీఈ చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, నిరుపేదలందరూ వైద్య ఖర్చులకోసం ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో అఓఖీఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకం ద్వారా పేదలు లబ్ధి పొందుతున్నారని, పేద ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం,గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపుతున్నారని అన్నారు

## మావోయిస్టులు లొంగిపోవాలి.. మావోయిస్టు దళ మాజీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్

**హైదరాబాద్ :** మావోయిస్టులు లొంగిపోవాలని కోరుతున్నట్లు మావోయిస్టు దళ మాజీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న వరుస ఎన్కౌంటర్ల నేపథ్యంలో మల్లోజుల వీడియో సందేశం పంపారు.నిన్నటి ఎన్కౌంటర్లో హిడ్మా సహా ఆరుగురు చనిపోవడం బాధాకరం అని మల్లోజుల పేర్కొన్నారు. మావోయిస్టులు లొంగిపోవాలని కోరుతున్నాను అని చెప్పారు. మారిన పరిస్థితుల దృష్ట్యా సాయుధ పోరాటం కొనసాగించలేం. ప్రజల్లో చేరి పోరాటం చేయాలని కోరుతున్నా. ప్రజల్లో ఉండి రాజ్యాంగబద్ధంగా పోరాటం సాగించాలి. పరిస్థితులు మారుతున్నాయి.. దేశం కూడా మారుతోంది. ఎన్కౌంటర్లలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఎన్కౌంటర్లో హిడ్మాతో పాటు పలువురి ప్రాణాలు పోయాయి. మావోయిస్టులు ప్రాణాలు కోల్పోవడం బాధ కలిగించింది అని మల్లోజుల పేర్కొన్నారు. లొంగిపోవాలనుకునే మావోయిస్టులు నన్ను సంప్రదించొచ్చు. నా ఫోన్ నంబర్ 8856038533 కు సంప్రదించవచ్చు అని మల్లోజుల సూచించారు.

## బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజ్ లో చోరీ

**ఇద్దరు అరెస్ట్, ఒక మైనర్ బాలుడు.. పరారీలో ముగ్గురు**



**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 10వ తేదీన జరిగిన బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజ్ దొంగతనాన్ని రాచకొండ పోలీసులు ఛేదించారు. అంతరాష్ట్ర దొంగలు ఇద్దరు, ఒక మైనర్ బాలుడిని పట్టుకున్నారు. గుజరాత్ కి చేందిన ఏ3 రాజ్ మనోహర్ పవర్ (22) మధ్యప్రదేశ్ కి చెందిన ఏ4 రితిక్ ఏ రితిక్ మోహిత్ (24) ఒక మైనర్ బాలుడు దొరికారు. పరారీలో గుజరాత్ కి చెందిన దినేష్ మోహిత్ (27), మధ్యప్రదేశ్ కి చెందిన అరుణ్ మోహిత్ (18), మహారాష్ట్ర కి చెందిన విలాస్ చౌహాన్ (22) వున్నారు. నిందితుల వద్ద నుండి 37 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. వీరు గూగుల్ మ్యాప్ లో కాలేజీల లొకేషన్లు చూసుకొని చోరీలకు పాల్పడుతున్నారని డీసీపీ అనురాధ వెల్లడించారు. గుజరాత్ ఉమర్గవ్ కి చెందిన నిందితులు కాలేజీలను టార్గెట్ చేయడంలో దిట్ట. గుజరాత్ లోని ఉమర్గవ్ గ్రామములో ఉన్న వారు మొత్తం కూడా చోరీలకు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీలో చోరీ చేసిన డబ్బులతో గుజరాత్ లోని పలు ప్రదేశాలలో భూములు కొన్నారు. నిందితుల కోసం 20మంది ప్రత్యేక టీమ్స్ లతో గుజరాత్లో సుమారు 1000 సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకున్నారు.


## ఫ్రీడం అయిల్ కోచంగ్ ద కోచ్ ప్రచారం

**హైదరాబాద్ :** ప్రముఖ వంటనూనె బ్రాండ్ ఫ్రీడమ్ సన్ ఫ్లవర్ ఆయిల్ వినియోగదాలు కొనుగోలు చేస్తున్న వంట నూనె పౌచ్ లో నూనె పరిమాణాన్ని తనిఖీ చేయడం గురించి అవగాహన కల్పించేందుకు కోచింగ్ ద కోచ్ ప్రచారం ప్రారంభించింది .హైదరాబాద్ బంజారాహిల్స్ ఫ్రీడం హౌస్ లో కోచింగ్ ది కోచ్ ప్రచారంలో రాహుల్ ద్రావిడ్ ను బ్రాండ్ అంబాసిడర్ గా నియమించుకున్న యాడ్ ఫిల్మ్ ను ఆయన లాంచ్ చేశారు . భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం ప్రతి లీటర్ పౌచ్ సన్ ఫ్లవర్ ఆయిల్ లో 910 గ్రాముల నూనె ఉండాలి. అయితే కొన్ని బ్రాండ్ లు ఈ నిబంధనలు పాటించడం లేదని లీటరు ప్యాకెట్ లో తక్కువ పరిమాణంలో నూనెను అందిస్తున్నట్లు గుర్తించామన్నారు . వంట నూనె పరిమాణాన్ని తనిఖీ చేసిన తర్వాత కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. ఫ్రీడమ్ హెల్తీ వంట నూనెలలో, ప్రతి లీటరు పౌచ్లో 910 గ్రాముల వంట నూనె ఉంటుందన్నారు.

## ఇస్లాం ఆత్మాహుతి కోరుకోదు

**హైదరాబాద్ :** ఆత్మాహుతి దాడిని "అమరత్వం"గా అభివర్ణిస్తూ ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ ఉన్–నబీ చేసిన వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఇస్లాంలో ఆత్మాహుతి (ఆత్మహత్య) 'హరామ్' (నిషిద్ధం) అని, అమాయకులను చంపడం ఘోరమైన పాపమని ఆయన స్పష్టం చేశారు. ఇది ఉగ్రవాదమే తప్ప మరేమీ కాదని తేల్చి చెప్పారు.ఈ మేరకు ఒవైసీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ నబీ ఆత్మాహుతి దాడిని సమర్థిస్తున్న పాత వీడియో ఒకటి ప్రచారంలో ఉంది. ఇస్లాంలో ఆత్మహత్య నిషిద్ధం, అమాయకులను చంపడం మహా పాపం. ఇవి దేశ చట్టాలకు కూడా విరుద్ధం. దీన్ని తప్పుగా అర్థం చేసుకోవడానికి ఏమీ లేదు. ఇది కచ్చితంగా ఉగ్రవాదమే" అని పేర్కొన్నారు.అదే సమయంలో, దేశ రాజధాని సమీపంలో భారీగా పేలుడు పదార్థాలు దొరకడం, కొత్త ఉగ్రవాద ముఠా వెలుగు చూడటంపై ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "గత ఆరు నెలల్లో కశ్మీర్లో స్థానికంగా ఎవరూ ఉగ్రవాద సంస్థల్లో చేరలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు హామీ ఇచ్చారు. మరి ఈ ముఠా ఎక్కడి నుంచి వచ్చింది? ఈ వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారు?" అని నిలదీశారు.ఇటీవల వైరల్ అయిన వీడియోలో, వృత్తిరీత్యా డాక్టర్ అయిన ఉమర్, ఆత్మాహుతి దాడిని 'షహీద్ ఆపరేషన్' (అమరవీరుల చర్య)గా అభివర్ణించాడు. అయితే, అతని వాదనను పలువురు ముస్లిం ప్రముఖులు కూడా ఖండిస్తున్నారు. జమ్మూకశ్మీర్ విద్యార్థి సంఘం జాతీయ కన్వీనర్ నాసిర్ ఖుహెమీ మాట్లాడుతూ.. "ఇస్లాంలో ఆత్మహత్యే హరామ్ అయినప్పుడు, ఆత్మాహుతి దాడి అంతకంటే పెద్ద పాపం. ఇస్లామిక్ బోధనలు ఎట్టి పరిస్థితుల్లోనూ పౌరులను లక్ష్యంగా చేసుకోవడానికి అనుమతించవు" అని స్పష్టం చేశారు

## తిప్పిరి తిరుపతిని కోర్టులో ప్రవేశపెట్టాలి




**జగిత్యాల :** ఏపిలో మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్ తె కోరుట్ల ఉలిక్కిపడింది. ఎన్ కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేత దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి ఉన్నాడనే ప్రచారంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. పోలీసుల అదుపులో ఉన్న తిరుపతిని కోర్టులో హాజరు పర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 40 ఏళ్ళ క్రితం అజ్ఞాతంలోకి తిరుపతి అలియాస్ దేవ్ జీ వెళ్లాడు. అయన తిప్పిరి వెంకట నర్సయ్య, గంగుబాయిల కుమారుడు. నలుగురు సంతానంలో రెండవ సంతానం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ. దేవ్ జీ భార్య సృజన ఆమె దళంలోనే పనిచేసే కరోనా టైం లో ఎన్కౌంటర్ చనిపోయింది. పోలీసుల అదుపులో ఉన్న తిరుపతిని కోర్టులో హాజరు పర్చాలని తిరుపతి సోదరుడు విజ్ఞప్తి చేసాడు. .



# మరో మోసం.. మొన్న అదితీ ఇప్పుడు శ్రియ


టెక్నాలజీ పెరిగిపోయిన తర్వాత ఏది నిజమో ఏది అబద్ధమో అర్థం కావట్లేదు. ఎందుకంటే మన పేరుని, ఫోన్ నంబర్లని ఎంతలా మోసాలకు ఉపయోగిస్తున్నారో చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు టాలీవుడ్ హీరోయిన్లు కూడా ఇలాంటి ఓ స్కామ్ బారిన పడుతున్నారు. రెండు రోజుల క్రితమే హీరోయిన్ అదితీ రావు హైదరీ తన పేరుతో వాట్సాప్‌లో మోసం జరుగుతుందని బయటపెట్టగా.. ఇప్పుడు ఇదే తరహాలో తన పేరుతోనూ జరుగుతోందని శ్రియ పోస్ట్ పెట్టింది. ఇప్పుడు ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. బుధవారం ఉదయం శ్రియ ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో ఓ తన ఫొటోతో ఉన్న ఫోన్ నంబర్ స్క్రీన్ షాట్ తీసి పెట్టింది. ఇది తన నంబర్ కాదని, తన పేరుతో సెలబ్రిటీలకు మెసేజ్ చేసి వాళ్ల టైమ్ వేస్ట్ చేయొద్దని పేర్కొంది. తాను అభిమానించే వ్యక్తులకు.. కలిసి సినిమాలు చేయాలని ఉందని చెబుతూ సదరు వ్యక్తి ఫేక్ వాట్సాప్ ఖాతా నుంచి మెసేజులు పెడుతున్నాడని, ఇది తన దృష్టికి వచ్చిందని చెప్పుకొచ్చింది. దీనిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. శ్రియ కెరీర్ విషయానికొస్తే అప్పట్లో తెలుగు, తమిళ, హిందీలో హీరోయిన్‌గా చేసింది. ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్, ఐటమ్ సాంగ్స్ చేస్తోంది. ఈ ఏడాది 'మిరాయ్'లో తల్లిగా ఆకట్టుకుంది. ప్రస్తుతం 'నాన్ వయలెన్స్' అనే తమిళ మూవీ చేస్తోంది.

# నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం: నాగచైతన్య



"ఒక నటుడిగా, ప్రేక్షకుడిగా నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం. కోవిడ్ తర్వాత అందరూ యాక్షన్ , సినిమాటిక్ యూనివర్స్, కొత్త వరల్డ్ నేపథ్యంలో వచ్చే సినిమాలకే ప్రేక్షకుల ఆదరణ ఉంటుందని చెప్పారు. కానీ ప్రేమకథలు థియేటర్స్‌లోకి వస్తే, విజయాలు సాధిస్తాయని ఇటీవల మరోసారి ప్రూవ్ అయ్యింది. లవ్‌స్టోరీస్ టైమ్‌లెస్" అని చెప్పారు నాగచైతన్య. ప్రియదర్శి, ఆనంది జంటగా, సుమ కనకాల కీలక పాత్రలో నటించిన చిత్రం 'ప్రేమంటే..'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వంలో రానా సమర్పణలో పుస్కూర్ రామ్మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు నాగచైతన్య, దర్శకుడు శేఖర్ కమ్ముల ముఖ్య అతిథులుగా హాజరై, బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. తొలి టికెట్‌ను రూ.లక్షా పదహారువేల నూటపదహార్లకు కడివేలు సాయి కొనుగోలు చేశారు. నాగచైతన్య మాట్లాడుతూ%-% "ఇండస్ట్రీలో ఉన్న విలక్షణ నటుల్లో ప్రియదర్శి ఒకరు. స్మాల్, బిగ్ బడ్జెట్ చిత్రాలు.. హారర్, కామెడీ, యాక్షన్ , లీడ్ యాక్టర్, హీరో... ఇలా తను ఒక మంచి కెరీర్‌ను బిల్డ్ చేసుకున్నాడు. నవనీత్ ఓ ఫ్రెష్ లవ్‌స్టోరీతో ఆడియన్స్ ముందుకు వస్తున్నందుకు హ్యాపీగా ఉంది. సుమగారు యాక్ట్ చేయడం ఓ సర్‌ప్రైజ్. ఈ టీమ్ అందరికీ శుభాకాంక్షలు" అని చెప్పారు. "ప్రియదర్శి మంచి సినిమాలు చేస్తూ వస్తున్నాడు. నవనీత్ టెన్షన్ లేకుండా కనిపిస్తున్నాడు. సినిమా బాగా వచ్చిందనుకుంటున్నాను. చిన్న సినిమాలు బాగా ఆడుతున్న టైమ్ ఇది. ఈ యంగ్ టీమ్ చేసిన ఈ చిత్రం సక్సెస్ సాధిస్తుందని ఆశిస్తున్నాను" అన్నారు శేఖర్ కమ్ముల. "ఏషియన్స్ ప్రొడక్షన్స్ హౌస్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థలో నేను సినిమా చేసే అవకాశాన్ని ఫ్యాన్స్ ప్రేమ వల్లే పొందగలిగాను" అన్నారు ప్రియదర్శి. "పెళ్లయిన తర్వాత ఎంత కొట్లాడుకున్నా, ఎంత అరుచుకున్నా, ఒక చాయ్ తాగుతూ మాట్లాడుకుని ఎలా సాల్వ్ చేసుకోవచ్చు' అన్నదే ఈ సినిమా కథ" అని తెలి?ిరు నవనీత్. తెలుగు పరిశ్రమలోనివారిపై సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నవారిని హైపర్ ఆది విమర్శించారు. నిర్మాతలు సురేష్‌బాబు, జాన్వీ నారంగ్ మాట్లాడారు.

## ఏడాదిన్నర తర్వాత.. థియేటర్లలోకి అనుపమ పరమేశ్వరన్ 'లాక్‌డౌన్'




ఈ ఏడాది బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను పలుకరించింది అనుపమ పరమేశ్వరన్. 2025లో డ్రాగన్, పరదా, కిష్కింధపురి, జేఎస్‌కే.. జానకి వీ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, ది పెట్ డిటెక్టివ్, బైసన్ సినిమాలతో మంచి హిట్స్ అందుకుంది. అనుపమ పరమేశ్వరన్ నటించిన తమిళ చిత్రం లాక్‌డౌన్ ఏఆర్ జీవా డైరెక్ట్ చేసిన ఈ మూవీ 2024 జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. పలు కారణాలతో వాయిదా పడ్డది. ఫైనల్‌గా ఈ చిత్రం విడుదలకు రెడీ అయింది. మేకర్స్ కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ కొత్త లుక్ షేర్ చేశారు. అనుపమ పరమేశ్వరన్ చీకటి గదిలో దిగాలుగా పడుకున్న స్టిల్‌తోపాటు ఏదో తెలియని బాధలో, ఆలోచనలో ఉన్నట్టుగా ఉన్న లుక్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. లైకా ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రానికి కేఏ శక్తివేల్ సినిమాటోగ్రఫర్. చార్లీ, నిరోషా, ప్రియా వెంకట్, లివింగ్ స్టన్, ఇందుమతి, రాజ్‌కుమార్, షామ్జి, లొల్లు సభా మారన్, వినాయక్ రాజ్, విధు, అభిరామి, రేవతి, సంజీవీ, ప్రియా గణేశ్, ఆశ ఇతర కీలక పాత్రల్లో నటించారు. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఆసక్తికరంగా మారింది.



# రానా సతీమణి మిహికా కళాత్మక ఈవెంట్.. హైదరాబాద్‌లోనే తొలిసారిగా!

హైదరాబాద్ సరికొత్త ఈవెంట్‌కు వేదికగా నిలవనుంది. ఆర్ట్ కనెక్ట్ ఆధ్వర్యంలో సరికొత్త కాంటెపరరీ నౌ అనే కళాత్మక కార్యక్రమం జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ ఐదు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 34 మంది సీనియర్ కళాకారుల కళలను ప్రదర్శించనున్నారు. హైదరాబాద్‌లో తొలిసారి ఈ ఈవెంట్ ఏర్పాటు చేయడం విశేషం. ఈ ప్రదర్శన నవంబర్ 21 నుంచి 25 వరకు ఫిల్మ్ నగర్‌లోని రామానాయుడు స్టూడియో సమీపంలో ఉన్న స్పిరిట్ కనెక్ట్‌లో జరగనుంది. ఈ ఈవెంట్‌లో చెన్నైకి చెందిన అశ్వితాస్‌తో కలిసి ఓజాస్ ఆర్ట్, అసైన్, ఆర్చర్ ఆర్ట్ గ్యాలరీ, ఆర్ట్ అలైవ్ గ్యాలరీతో కలిసి ఆర్ట్ షోను ఆర్ట్ కనెక్ట్ హైదరాబాద్ ప్రదర్శించనుంది. ఇది కేవలం ఒక కళా ప్రదర్శన మాత్రమే కాదు.. కళలను ప్రతిబింబించడానికి, ప్రారంభించడానికి ఇదొక ఆహ్వానమని ఆర్ట్ కనెక్ట్ వ్యవస్థాపకురాలు, రానా సతీమణి మిహీకా దగ్గుబాటి తెలిపారు. ఈ సందర్భంగా అశ్విత డైరెక్టర్ అశ్విన్ ఈ రాజగోపాలన్ మాట్లాడుతూ.. 'ఆర్ట్ కనెక్ట్‌తో మా సహకారం ఆలోచనాత్మక, సాంస్కృతిక సంభాషణకు భాగస్వామ్యంలాంటిది. జ్ఞాపకశక్తి, గుర్తింపు, రూపంతో మాట్లాడే రచనలను ఎదుర్కొనే అరుదైన అవకాశాన్ని కాంటెంపరరీ నౌ అందిస్తుందని' అన్నారు.



# వా వాతియార్ తెలుగు టైటిల్ ఇదే.. హైప్ పెంచుతోన్న కార్తీ నయా లుక్

తమిళంతోపాటు తెలుగులో కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉన్న కోలీవుడ్ స్టార్ యాక్టర్లలో ఒకడు కార్తీ ఈ టాలెంటెడ్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం వా వాతియార్ నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్నాడు. ఉప్పెన ఫేం కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో తమిళంతోపాటు తెలుగులో కూడా విడుదల చేయనుండగా.. విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక కార్తీ సినిమాలకు తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉంటుందని తెలిసిందే. తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ తెలుగు టైటిల్‌ను ఫిక్స్ చేసింది. ఈ చిత్రం తెలుగులో అన్నగారు వస్తారు టైటిల్‌తో రిలీజ్ కానుంది. కార్తీ ఖాకీ చొక్కాలో స్టైలిష్ రెడ్ గాగుల్స్ పెట్టుకుని డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తున్న పోస్టర్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. అన్నగారు వస్తారు చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. కార్తీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది సూపర్ హిట్‌గా నిలిచిన ఆవారా చిత్రం నవంబర్ 22న తెలుగులో రీరిలీజ్ కాబోతుందని తెలిసిందే.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com